# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

మంగళవారం 03.03.2026

డెయిలీ.కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


### బాల్క సుమన్‌కు
## బెయిల్ మంజూరు



**మంచిర్యాల :** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు బెయిల్ మంజూరయ్యింది. కోర్టు రూ. 25వేల పూచీ కత్తుతో, షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. సోమవారం ఉదయం బాల్క సుమన్ కస్టడీ పిటిషన్‌ను వాయిదా వేసిన కోర్టు సాయంత్రం బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ పిటిషన్‌పై మంచిర్యాల కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ పోలీసులు జిల్లా కోర్టులో అప్పీల్ చేశారు. పోలీసులు దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై తాజాగా విచారణ జరిపిన జిల్లా కోర్టు ఈ నెల 5వ తేదీకి వాయిదా వేసింది.

# యుద్ధం..భీకరం

పశ్చిమాసియాలో యుద్ధం మరో తీవ్రమైన మలుపు తీసుకుంటోంది. ఇప్పటివరకు అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై విరుచుకుపడితే.. ఇరాన్ బదులుగా ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై దాడులు చేస్తోంది. సోమవారం ఇరాన్‌కు మద్దతుగా లెబనాన్‌లోని హెజ్బొల్లా తీవ్రవాద సంస్థ, ఇరాకీ సాయుధ మిలీషియా గ్రూపులు తెరపైకి వస్తే.. మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్‌కు తోడుగా ఫ్రాన్స్, యూకే, జర్మనీ రంగంలోకి వచ్చాయి. ఈ మేరకు మూడు దేశాలు సోమవారం ఉమ్మడిగా ప్రకటన విడుదల చేశాయి.

13లో..



- అమెరికాకు తోడుగా రంగంలోకి బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ
- ఇరాన్‌కు మద్దతుగాహెజ్బొల్లా, ఇరాకీ సాయుధ మిలీషియా
- దాడులు నాలుగైదు వారాలు కొనసాగుతాయన్న ట్రంప్
- ఇరాన్‌పై కొన్ని అరబ్ దేశాలూ దాడి చేస్తాయని ప్రకటన
- చర్చల కోసం ప్రయత్నించట్లేదని స్పష్టం చేసిన ఇరాన్
- ఇజ్రాయెల్, ఇరాక్, గల్ఫ్ దేశాల్లో ఇరాన్ క్షిపణి దాడులు
- ఆరామ్‌కో చమురు రిఫైనరీపై దాడి.. సరఫరా బంద్
- ఇరాన్‌పై మరింతగా విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్
- లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపైనా భీకర దాడి
- హోర్ముజ్ మార్గంలో చమురు నౌకలపై డ్రోన్ దాడులు
- భారతీయుడు సహా ఇద్దరి మృతి
- కూలిపోయిన మూడు అమెరికా ఎఫ్-15ఈ ఫైటర్లు
- వాటిని కువైట్ పొరపాటున కూల్చేసిందన్న అమెరికా
- వాటిలో ఒక దాన్ని తామే కూల్చేశామన్న ఇరాన్
- ఖమేనీ భార్య మృతి.. తాత్కాలిక సుప్రీం అరాఫీ కూడా చనిపోయినట్లుగా ప్రచారం

## నేటి తరానికి దుద్దిళ్ల శ్రీపాదరావు స్ఫూర్తి

### కర్ణాటక స్పీకర్ యూటీ ఖాదర్ ఫరీద్



**హైదరాబాద్, వాస్తవం: మార్చి 2 :** స్పీకర్ వ్యవస్థకే వన్నె తెచ్చిన విలువల శిఖరం శ్రీపాదరావు అని కర్ణాటక స్పీకర్ యూటీ ఖాదర్ ఫరీద్ కొనియాడారు. రాజకీయాల్లో పదవి అంటే కిరీటం కాదని, బాధ్యతని చాటి చెప్పిన దార్శనికుడని శ్లాఘించారు. హైటెక్‌సిటీలోని శిల్పాకళా వేదికలో తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సర్పంచ్ నుంచి స్పీకర్ వరకు ఎదిగిన శ్రీపాదరావు రాజకీయ ప్రస్థానం ఎంతో స్ఫూర్తి దాయకమని కొనియాడారు.తన తండ్రి ఆశయసాధనకు చిత్తశుద్ధితో కృ షిచేస్తూ ప్రజాసేవలో ముందుకు సాగుతానని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్, ఎమ్మెల్యేలు విజయరమణారావు, రాజ్‌ఠాకూర్ మకాన్ సింగ్, ఆది శ్రీనివాస్, ప్రేమ్‌సాగర్‌రావు, గండ్ర సత్యనారాయణ, కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీలు సురభి వాణీదేవి, బల్మూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## జల్లికట్టులో విషాదం..

### ఎద్దు పొడిచి ముగ్గురి మృతి



**తమిళనాడు, మార్చి 02:** శివగంగై జిల్లాలో ఏర్పాటు చేసిన జల్లికట్టులో తీవ్ర విషాదం నెలకొంది. సోమవారం జరిగిన ఈ క్రీడలో ఎద్దు పొడవడంతో ముగ్గురు మరణించారు. మరో 50 మందికిపైగా గాయపడ్డారు. స్థానికుల సహాయంతో వారందరినీ పోలీసులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో 15 మంది పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. జల్లికట్టు సందర్భంగా సరైన భద్రతా చర్యలు చేపట్టలేదని.. అందువల్లే ఇలా జరిగిందంటూ స్థానికులతో పాటు బాధిత కుటుంబాలు ఆరోపిస్తున్నాయి.మరో వైపు ఈ ఘటనలో మరణించిన వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యులు ఇప్పటికే ఆసుపత్రికి చేరుకున్నారు. తమిళనాడులో జల్లికట్టు పోటీలను సంప్రదాయ క్రీడగా ప్రజలు జరుపుకొంటారు. ఈ క్రీడలను చూసేందుకు ఏపీ, తెలంగాణ ప్రజలు భారీగా తమిళనాడుకు తరలివస్తారు. పరుగులు తీస్తున్న పశువులను పట్టుకోవడానికి యువకులు ఉత్సాహంగా పోటీపడి పరుగెడతారు. ఇలాంటి సమయంలో కొన్నిసార్లు ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటుంటాయి.

## భారత్ శాంతి, సుస్థిరతలనే కోరుకుంటుంది

**సౌదీ, బహ్రెయిన్, జోర్డాన్ దేశాధినేతలకు మోదీ ఫోన్**

**మోదీకి ధన్యవాదాలు తెలిపిన నెతన్యాహు**



**న్యూఢిల్లీ, మార్చి 2:** పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. భారత్ ఎప్పుడూ శాంతి, సుస్థిరతలనే కోరుకుంటుందని ప్రధాని మోదీ చెప్పారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో కెనడా ప్రధాని కార్నీతో సంయుక్త విలేకరుల సమావేశంలో పాల్గొన్న మోదీ పశ్చిమాసియాలో పరిస్థితులపై మాట్లాడారు. చర్చలు, దౌత్యం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలనేదే భారత విధానమని ఆయన పునరుద్ఘాటించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధాని మోదీ.. సౌదీ, బహ్రెయిన్, జోర్డాన్ దేశాధినేతలకు ఫోన్ చేశారు. సౌదీ అరేబియా రాజు మొహమ్మద్ బిన్ సల్మాన్‌తో మోదీ మాట్లాడారు. సౌదీపై జరిగిన దాడులను ఆయన ఖండించారు. భారతీయులను జాగ్రత్తగా చూసుకుంటున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫాతోనూ మోదీ ఫోన్‌లో మాట్లాడి భారతీయుల క్షేమ సమాచారం గురించి ఆరా తీశారు. జోర్డాన్ రాజు అబ్దుల్లా-2తో కూడా మోదీ ఫోన్‌లో మాట్లాడారు. మరోవైపు, మోదీకి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ధన్యవాదాలు తెలిపారు. తమకు అండగా నిలిచిన స్నేహితుడు మోదీకి ధన్యవాదాలంటూ ఆయన భారతీయ మీడియా ప్రతినిధులతో అన్నారు.

## బడులకు హోలీ సెలవు నేడే

**హైదరాబాద్, మార్చి 2 :** స్కూళ్లకు హోలీ పండుగ సెలవుపై నెలకొన్న గందరగోళానికి విద్యాశాఖ ఎట్టకేలకు తెరదించింది. మంగళవారమే హోలీ సెలవుదినంగా ప్రకటించింది. విద్యాశాఖ విడుదల చేసిన అకాడమిక్ క్యాలెండర్‌లో మార్చి 4న హోలీ పండుగ సెలవుగా ప్రకటించారు. అయితే ప్రభుత్వం మార్చి 3న సెలవుగా ప్రకటించింది. అకాడమిక్ క్యాలెండర్‌లో ఒకలా.. సర్కార్ సెలవుల జాబితా మరోలా ఉండటం గందరగోళానికి దారితీసింది. విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ స్పందించి మార్చి 3న సెలవు ప్రకటించారు.రంజాన్, శ్రీరామనవమి సెలవులపైనా సందిగ్ధం నెలకొనగా.. దీనిపైనా నవీన్ నికోలస్ స్పష్టత ఇచ్చారు. ఈ రెండు పండుగలకు కూడా ప్రభుత్వం ప్రకటించిన సెలవులనే అనుసరించాలని ఆదేశించారు. అకాడమిక్ క్యాలెండర్‌లో మార్చి 20న రంజాన్, 26న శ్రీరామనవమి సెలవులుగా ప్రకటించారు. ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్‌లో మార్చి 21న రంజాన్, 22న రంజాన్ తదుపరి రోజు, మార్చి 27 శ్రీరామనవమి



సెలవులుగా ప్రకటించారు. గందరగోళం నెలకొనడంతో 21న రంజాన్, 27న శ్రీరామనవమి సందర్భంగా బడులకు సెలవులుగా ప్రకటించారు.

## నేడు బ్లడ్‌మూన్

**మధ్యాహ్నం 3.20 నుంచి చంద్రగ్రహణం**

**తెలుగు రాష్ట్రాల్లో సాయంత్రం 6 తర్వాత దర్శనం**

**హైదరాబాద్ , మార్చి 2 :** వినువీధిలో నేడు (మంగళవారం) చంద్రగ్రహణం కనువిందు చే యనున్నది. 'బ్లడ్ మూన్'గా పిలిచే ఈ దృశ్యాన్ని వీక్షించేందుకు హైదరాబాద్ వా సులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. అలాంటి వారి కోసం బిర్లా ప్లానిటోరియం, ఓయూ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 3.20 గంటలకు 'బ్లడ్ మూన్' దశ ప్రారంభమవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో సాయంత్రం 6 గంటల తర్వాత దీన్ని చూడొచ్చు. దేశంలోని చాలా ప్రాంతాల్లో 7 నుంచి 25 నిమిషాలపాటు దీన్ని చూసేందుకు వీలుంటుందని ఖగోళ శాస్త్రవేత్తలు చెప్తున్నారు.భూమి నీడ చంద్రునిపై పూర్తిగా పడినప్పుడు సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడుతుంది. భూ వాతావరణం సూర్యకాంతిని వక్రీకరించి కేవలం ఎరుపు రంగు కిరణాలను మాత్రమే చంద్రునిపైకి ప్రసరింప



జేస్తుంది. దీనివల్ల చంద్రుడు ఎరుపు రంగులో మెరుస్తూ కనిపిస్తాడు. దీనినే 'బ్లడ్ మూన్' అని పిలుస్తారు. ఎలాంటి కండ్లజోడు, ఇతర రక్షణ పరికరాలు అవసరం లేకుండా నేరుగా దీన్ని చూడొచ్చని, మళ్లీ ఇలాంటి చంద్రగ్ర హణం 2028 జులై 6న ఏర్పడే అవ కాశం ఉన్నదని శాస్త్రవేత్తలు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 18 ఏళ్ల తర్వాత కలిసిన స్నేహ హృదయాలు

**వాస్తవం:మనోహరాబాద్:**

మండల కేంద్రమైన మనోహరాబాద్ లోని ఆమాని కాటేజ్‌లో శ్రీ రాజరాజేశ్వరి హై స్కూల్ 2008-2009లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 18 సంవత్సరాల తర్వాత ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్తి 18 ఏళ్ల విరామం తర్వాత ఒకే వేదికపై కలిసిన స్నేహితుల హృదయాలు ఆనందంతో ఉప్పొంగాయి. ఒకప్పుడు ఒకే తరగతి గదిలో కలిసి చదివిన విద్యార్థులు,నేడు జీవితంలో వివిధ రంగాల్లో స్థిరపడినా-వారి స్నేహబంధం మాత్రం యథాతథంగా నిలిచింది. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు నాగ భూషణం, హరి లాల్,నారాయణ,శ్రీనివాస్‌లను వేదికపైకి



ఆహ్వానించి విద్యార్థులంతా కలిసి పాదాభివందనం చేసుకొని,పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. గురువులంతా కలిసి విద్యార్థులను ఆశీర్వదిస్తూ,తమ శిష్యుల విజయాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ మరింత ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. ఉదయం నుండి సాయంత్రం వరకు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. విద్యార్థులు తీసుకున్న ఫోటోలు,పంచుకున్న నవ్వులు ఈ గెట్ టుగెదర్‌ను చిరస్మరణీయంగా మలిచాయి. సమిష్టి కృషితో విద్యార్థులంతా కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు శిరీష,దివ్య,మాన్విత, మాధవి,మమత,వాణిశ్రీ,దినేష్,పవన్,శ్రీశైలం, మిన్హాజ్,భాను,నాగరాజు,కృష్ణ కిశోర్, గణేష్,మహేష్,మౌనిక,ఎం.మౌనిక, బి.మౌనిక,కల్పన,సుష్మిత,కిశోర్,హరీష్ గౌడ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో నర్సరీ పనుల ప్రారంభం



**వాస్తవం : కాటారం**

కొత్తపల్లి గ్రామపంచాయతీలో నర్సరీ పనులను సోమవారం సర్పంచ్ కన్నీరు అరుణ స్వామి కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన ఈ నర్సరీ పనుల ద్వారా గ్రామంలో పచ్చదనం పెంపొందడంతో పాటు భవిష్యత్తులో మొక్కల పెంపకం విస్తరించనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిలుముల అశోక్, కారోబార్ శశి కుమార్, ఏపీఓ వెంకన్న, కార్యదర్శి జ్యోత్స్న, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్‌తో పాటు వార్డు సభ్యులు, కూలీలు పాల్గొన్నారు. చేపట్టిన పనులను నాణ్యతతో, సమయానికి పూర్తి చేయాలని అధికారులు సూచించారు. గ్రామ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.



## రెవెన్యూ కార్యాలయంలో
# శ్రీపాదరావు జయంతి

**వాస్తవం : రామగుండం రూరల్**

పెద్దపల్లి జిల్లా అంతర్గా మండలం మండల తహశీల్దార్ కార్యాలయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపదరావు జయంతి వేడుకలు ని అంతర్గం తహశీల్దార్ తూ మూ రవీందర్ పటేల్ నిర్వహించడం జరిగింది. అనంతరం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ ఆయన చిత్రపటాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవీందర్ పటేల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి శాసనసభ గౌరవాన్ని కాపాడిన ఆదర్శ నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. మంథని నియోజకవర్గం నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు అంకితభావంతో సేవలందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తూము రవీందర్ పటేల్, డిప్యూటీ తహశీల్దార్ మల్యాల తిరుపతి, సీనియర్ అసిస్టెంట్ త్రివేణి ,గిర్ధవార్ గుంట రమేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆపరేటర్ వేణు, జి పి ఓ లు పోచయ్య, సుమలత శంకర్ స్వామి, వినోద, శ్రీనివాస్ ,రెవెన్యూ సిబ్బంది అంజయ్య, ఓదల్ పాల్గొన్నారు.

# సుందిల్లలో వైభవంగా నరసింహస్వామి కళ్యాణోత్సవం

**వాస్తవం : గోదావరిఖని**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో గల సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. విశ్వ వసు నామ సంవత్సర పాల్గొన శుద్ధ త్రయోదశి నుండి చతుర్థి వరకు ఈ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామి వారి మూలవిలాటుకు పంచో పరిషత్,సహిత అభిషేకం,గణపతి పూజ, పుణ్యాహవాచనము నవగ్రహ స్థాపన మంట పారాధన, ప్రధాన కలశ స్థాపన, ధ్వజారోహణము నిర్వహించారు. అనంతరం ఎదురు కోళ్ల ఉత్సవం పుష్కరాంశ సమూహూర్తమున శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణ మహోత్సవం వేద పండితులు రుద్రభట్ల జయంత్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా ఘనంగా నిర్వహించారు. కళ్యాణోత్సవానికి భారీ ఎత్తున బక్తులు హాజరై పూజలు నిర్వహించారు. ఆలయ వో రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్బంగా గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్ దంపతులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోడికొప్పుల సత్యనారాయణ గౌడ్, సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సదానందంతో పాటు చింతల రాజిరెడ్డి, జనగామ హేమలత, రేకుంట్ల రవి,నరెడ్ల శ్రీనివాసరావు, మాటూరి సమ్మయ్య తోపాటు గోదావరిఖని తదితర ప్రాంతాల నుండి భక్తులు, రామగిరి సేవ సమితి మహిళా సభ్యులు సేవ కార్యక్రమా



లతో పాటు కోలాటాలతో ఆకట్టుకున్నారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# కాటారంలో ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి

**వాస్తవం: కాటారం:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ కీ.శే. దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి సందర్భంగా కాటారం మండలంలోని పలు ప్రాంతాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాటారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజాసేవలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అడ్డూరి, బాబు తాసిల్దార్ నాగరాజు,ఎంపీఓతో వీర స్వామి పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా కాటారం మండలం బయ్యారం గ్రామపంచాయతీలో కూడా శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇనుగాల లింగయ్య, ఉపసర్పంచ్ జాగిరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు జాగిరి రాజబాబు గౌడ్, వార్డు సభ్యులు రజీత శ్రీనివాస్, గుంటి శ్రీనివాస్, సాగే మహేష్ తదితరులు పాల్గొన్నారు. కాటారం మండల కేంద్రంలో శ్రీపాదరావు విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి శాసనసభ గౌరవాన్ని కాపాడిన ఆదర్శ నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. మంథని నియోజకవర్గం నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు అంకితభావంతో సేవలందించారని తెలిపారు. స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ నిష్పక్షపాత ధోరణితో ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని



ప్రజాసేవలో ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు. శ్రీపాదరావు ఆశయాలు, సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, దేశం గర్వించదగ్గ నాయకుడు మన ప్రాంతానికి చెందినవారు కావడం గర్వకారణమని పేర్కొన్నారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి



**వాస్తవం : చందుర్తి:** చందుర్తి మండలం దేవుని తండా గ్రామపంచాయతీ పరిధిలోని విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరు తూ సర్పంచ్ భూక్య మోహన్ సోమవారం సెస్ అసిస్టెంట్ ఇంజనీర్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ మాట్లాడుతూ తండాలో విద్యుత్ సరఫరా వ్యవస్థను మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. తండాలో విద్యుత్ స్తంభాలు లేని ప్రాంతాలను గుర్తించి వెంటనే కొత్త పోల్స్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి నాణ్యమైన విద్యుత్తును అందించాలని విజ్ఞప్తి చేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, త్వరలోనే స్తంభాల ఏర్పాటుకు, విద్యుత్ సమస్యల పరిష్కా రానికి చర్యలు తీసుకుంటామని సెస్ ఎఇ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు భూక్య గబ్బర్ సింగ్ పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,మార్చి 02(జిల్లా ప్రతినిధి)**



సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన పి.ఓదెలు తనకు ఖానాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 48/38లో వారసత్వంగా ఒక ఎకరం భూమి ఉందని,ఆ భూమి మరణించిన తన తండ్రి పేరు మీద ఉందని,అట్టి భూమి తన పేరు మీద మార్చి పట్టా పాస్ పుస్తకం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ మంథని కు రాస్తూ క్షేత్రస్థాయిలో విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి పట్టణం తిలక్‌నగర్‌కు చెందిన బి.శ్యామల తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీ.డీ.హౌసింగ్‌కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణం రంగంపల్లి కు చెందిన కే.కవిత తమ దివ్యంగులమని ఆ కోటాలో తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీ.డీ.హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకో వాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి జిల్లాకు చెందిన బానోతు రాజేష్ నాయక్ సీఎం కప్పు క్రీడా పోటీలలో తన కుమారుడు బానోతు రెడ్యా నాయక్‌కు గాయాలయిందని,అతని చికిత్స కోసం అవసరమైన ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డివైఎస్ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన జింకను కాపాడిన గ్రామస్తులు



**వాస్తవం:మనోహరాబాద్:**

మనోహరాబాద్ మండలంలోని జీడిపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో సోమవారం ఒక జింకపై వీధి కుక్కలు దాడి చేశాయి.అది గమనించిన గ్రామస్తులు కుక్కలను తరిమికొట్టి గాయపడిన జనుకను రక్షించి ప్రధమ చికిత్స అందించారు.అనంతరం జింకకు నీరు తాగించి,అటవీ శాఖ,పశు వైద్య అధికారులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న అధికారులు ఘటన స్థలానికి చేరుకుని జింకను స్వాధీనం చేసుకుని చికిత్స నిమిత్తం పశు వైద్యశాలకు తరలించారు.సరైన సమయానికి జింకను కాపాడి అటవీశాఖకు సమాచారం అందించిన గ్రామస్తులను అధికారులు అభినందించారు.

# నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణ

**వాస్తవం : అడ్డగూడూరు :**




నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీడీవో శంకరయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులు ప్రజాసేవలో కీలక పాత్ర పోషించాలని, గ్రామాభివృద్ధికి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పరిపాలనా విధానాలు, విధులు, బాధ్యతలపై వార్డు సభ్యులకు సంక్షిప్తంగా అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్లు శ్రీశైలం, రమేష్, జనరంజన్ వార్డు సభ్యులకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు, చౌళ్ళరామారం, గట్టుసింగారం, రేపాక, లక్ష్మిదేవికాల్వ, కంచనపల్లి, ధర్మారం, కొండంపేట గ్రామాల ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కు అందజేత



**వాస్తవం:ముప్కాల్**

మండలంలోని వెంచిర్యాల గ్రామంలో కళ్యాణలక్ష్మీ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు సోమవారం రోజు ఉదయం స్థానిక సర్పంచ్ నిమ్మల రాజమణి-శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముంతాజ్బోద్దీన్, ఉప సర్పంచ్ గున్నల అన్నపూర్ణ దేవి, వార్డ్ సభ్యులు మట్ట కల్పన, సామ మౌనిక, పంచాయతీ సెక్రెటరీ హన్మాండ్లు, జీపీవో తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు జయంతి

**మాజీ స్పీకర్‌కు నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**



**వాస్తవం : సిరిసిల్ల**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా శ్రీపాదరావు చిత్రపటానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే, అదనపు ఎస్పీ చంద్రయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో సిఐలు రవి, నాగేశ్వరరావు, ఆర్ఐలు యాదగిరి, రమేష్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుడుంబా తయారీ కేంద్రాలపై పోలీసుల దాడి



**వాస్తవం:చెన్నూర్ ఆర్సి**

కోటపల్లి ఎస్సై రాజశేఖర్‌కి అందిన సమాచారం మేరకు సోమవారం అర్జునగుట్ట గ్రామంలోని పలు అనుమానిత ప్రాంతాల్లో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిల్వ ఉంచిన గుడుంబాను తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆకుదారి అనిల్ ,అట్టేలా మల్లయ్య, ఆకుదారి సదువలిలపై కేసు నమోదు చేసినట్లుగా పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. గుడుంబా వల్ల ఎన్నో కుటుం బాలు చితికిపోతున్నాయని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి అక్రమ తయారీదారులపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బుజ్జి బాబు,టి .జి ఎస్.పి కానిస్టేబుల్స్ మల్లేష్,సాయికృష్ణ,నరేష్‌లు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**మార్కుక్,వాస్తవం :** మండల కేంద్రమైన మార్కుక్ గ్రామంలో గ్రామదేవతగా పూజలు అందుకుంటున్న పోచమ్మ ఆలయ నిర్మాణానికి సోమవారం భక్తిశ్రద్ధల మధ్య భూమి పూజ నిర్వహించారు.గ్రామ ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు ఉపసర్పంచ్ సాయిని మహేష్ తెలిపారు. ఆలయం నిర్మాణం పూర్తయిన తర్వాత గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రముగా మారడంతో పాటు సాంప్రదాయ ఉత్సవాలు, జాతరలు ఘనంగా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రశాంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులు గర్జకుంట నాగరాజు, గరిజకుంట శ్రీనివాస్, పెద్ద మనిషి ఇసాకంటి రాజు, చంద్రయ్య, నర్సింలు, రాములు, యాదగిరి, మల్లేష్, దుర్గయ్య, రమేష్, గణేష్, దేవి తదితరులు పాల్గొన్నారు.



# జోగిపేట హైస్కూల్లో ఘనంగా సైన్స్ డే



**వాస్తవం: ఆందోల్:** జోగిపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో సైన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. జన్య ఫౌండేషన్ వారు నిర్వహించిన జన్య ఆన్యువల్ డే ఈవెంట్స్‌లో భాగంగా మొదటి కేటగిరి జన్య సైంటిఫిక్ రంగోలి రెండవ కేటగిరి జన్య క్రియేటివ్ ఫెయిర్ మూడవ కేటగిరి జన్య సోషల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం చాల వినూత్నం గాను విద్యార్థులలో సృజనాత్మక శక్తిని వెలికి తీసే విధంగానూ వివిధ విభాగాలలో వారి నైపుణ్యతను పెంపొందించుకోవడానికి ఆ కళలను ప్రదర్శించడానికి చాల చక్కగా ఉపయోగపడింది. సైన్స్ డే రోజు జరిగిన ఈ మూడు కేటగిరీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన టువంటి విద్యార్థులకు జన్య ఫౌండేషన్ వారు అందజేసిన బహుమతులు మెడల్స్ మెమొంటోస్ సర్టిఫికెట్స్‌ను విద్యార్థులకు ఉపాధ్యాయులకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ కుమార్ , సీనియర్ ఉపాధ్యాయులు ఆర్ టి యు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల మానయ్య , పాఠశాల ఉపాధ్యాయులు నరోత్తం కుమార్, త్రినాథ్ ,రాములు, అనిల్,హనుమంత్ రాజ్, రవి కుమార్ చంద్రశేఖర్ ,విజయ నిరీక్షణ దయాశీల ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినటు వంటి ఇక్కడకు విచ్చేసి మా విద్యార్థులను మా ఉపాధ్యాయులను బాగా మోటివేట్ చేసి ఎంకరేజ్ చేస్తున్న టువంటి గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ యాజమాన్యం జన్య ఫౌండేషన్ ప్రతినిధులు కె. సురేంద్ర కుమార్‌కి షేక్ అక్బర్ డిఇఓ ఎస్ వెంకటేశ్వర్లు డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ ప్రధానోపాధ్యాయులు అయినటువంటి సిద్ధారెడ్డికి, పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తరపున ధన్యవాదలు తెలిపారు.

# ఘనంగా శివచరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు




**శంకరపట్నం : వాస్తవం :** శంకరపట్నం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు గోపగోని బసవయ్య హాజరై కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదెపు అజయ్, ఉప సర్పంచ్ గొట్టె మధు, హిసామోద్దీన్, గండికోట రవి, నూనె శ్రీకాంత్, పంద్రాల మహేష్, కనకం మహేష్, కృష్ణకాంత్, ప్రవీణ్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే

## 31 ఫిర్యాదులు స్వీకరణ

## జిల్లా ఎస్పీ మహేష్ బి గితే



**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాదితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 31 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాల న్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని పరిష్కరించేలా చూస్తామన్నారు.

# ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్



**వాస్తవం : మద్నూర్:**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో సోమవారం ఆధార్ కేంద్రాన్ని తహసిల్దార్ ఎండి. ముజీబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త ఆధార్, ఆధార్ లో మార్పులు, ఆధార్ లో నేమ్ చేంజ్, మొబైల్ లింక్ తదితర సేవలను మండల పరిధిలోని గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సునీల్ నార్లవార్, వార్డు సభ్యులు సక్కర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి



**వాస్తవం : రామగుండం రూరల్ :**

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం భామ్లానాయక్ తండా సర్పంచ్ అఖిల ఆంజి నాయక్ ఆధ్వర్యంలో శ్రీపాద రావు జయంతి సందర్భంగా రాజీవ్ తండా ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అఖిల- అంజి, ఉప సర్పంచ్ రాజేశ్వరి సారయ్య, మాజీ ఉప సర్పంచ్ శంకర్, వార్డు సభ్యులు ఇస్లావత్ రాజేష్, భూక్య తిరుపతి, రాజేష్, జైపాల్ ,మల్కా సురేందర్, గట్టన్నా ,అనిల్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో వార్షిక సైన్స్ ఫెయిర్

**వాస్తవం : రాజేంద్రనగర్**



అత్తాపూర్‌లోని నారాయణ పాఠశాలలో వార్షిక సైన్స్ ఫెయిర్‌ను పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. నారాయణ పాఠశాలల ఏజీఎం శ్రీనివాసరెడ్డి ఈ ఫెయిర్‌ను ప్రారంభించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని ఆయన కోరారు. ఉత్సాహభరితంగా జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని అనేక సృజనాత్మక ప్రాజెక్టులు వర్కింగ్ మోడల్ లను ప్రదర్శించారు. పునరుత్పత్తి శక్తి, రోబోటిక్స్, పర్యావరణ పరిరక్షణ, అంతరిక్ష విజ్ఞానం, స్మార్ట్ సిటీ వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తయారుచేసిన సౌరశక్తితో పనిచేసే ఇల్లు, వర్షపు నీటి సంరక్షణ విధానం, ఆక్వాపోనిక్, విక్రమ్ ల్యాండర్, తిరుపతి సెట్టింగ్ నమూనాలు ఆకర్షణగా నిలిచాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రదర్శనను సందర్శించి విద్యార్థుల కృషిని ప్రశంసించారు. అనంతరం ఏజీఎం శ్రీనివాస్ రెడ్డి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్ డి అబీదున్నిస, కోఆర్డినేటర్లు శ్రీకాంత్, పర్వీన, రష్మిక, ప్రిన్సిపాల్ మధుమతి పాల్గొన్నారు.



# భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అంగన్ వాడీ, గ్రామపంచాయతీ, హెల్త్ సబ్ సెంటర్స్ తుది దశ భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు .జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, 15 ఆర్థిక సంఘం నిధులు, ఎన్ హెచ్ ఎం, డీఎంఎఫ్టీ ఇతర నిధులతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య, గ్రామ పంచాయతీ, అంగన్ వాడీ భవనాలు, ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, ప్రహరీల నిర్మాణాలు, కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో నిర్మాణ పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆయా శాఖల జిల్లా అధికారులతో సోమవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ....జిల్లాలోని వివిధ మండలాలకు మంజూరు చేసిన మహిళా సమాఖ్య భవనాల పనులను మూడు రోజుల్లో మొదలుపెట్టాలని, ఇప్పటికే ప్రారంభించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా మహిళా సమాఖ్య భవన పనులను ప్రణాళిక ప్రకారం వేగంగా పూర్తి చేసి అందు బాటులోకి తీసుకురావాలని సూచించారు. తుది దశలో ఉన్న గ్రామపంచాయతీ, అంగన్ వాడీ, హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనులను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా భవనాల్లో నీటి, విద్యుత్, టాయిలెట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు.వివిధ గ్రామాల్లో ఇంకా ప్రారంభించని పనులపై ఆయా మండలాల ఎంపీడీవోలు ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయా సమస్యలను పరిష్కరించాలని, త్వరితగతిన పనులను పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఎంపీడీవోలు తమ పరిధిలోని



ఏపీవోలు, పంచాయతీరాజ్ శాఖ ఏఈలతో సమావేశం ఏర్పాటు చేయాలని, తమ మండలాలకు ఏఏ నిర్మాణాలు మంజూరయ్యాయి? వాటి ప్రస్తుత పరిస్థితి పై ఆరా తీయాలని, పనుల పురోగతిపై సమాచారం తెలుసుకోవాలని ఆదేశించారు. తమ మండలాలలో నిర్మిస్తున్న భవనాలు, టాయిలెట్లు ఇతర అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలని ఏమైనా సమస్య ఉంటే పరిష్కరించాలని ఆదేశించారు. సంబంధిత ప్రభుత్వ శాఖ అధికా రులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాలని తెలిపారు. అంగన్ వాడీ కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రత కోసం డస్ట్ బిన్, పిల్లలు చేతులు కడుక్కునేందుకు హ్యాండ్ వాష్ అందుబాటులో పెట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య పనులను పక్కాగా చేయాలని, దీనిపై జిల్లా పంచాయతీ అధికారి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకునేలా ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు.ప్రతి అభివృద్ధి నిర్మాణ పనులను గడువు లోగా పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు పనుల పురోగతిని ఆయా శాఖల జిల్లా అధికారులు సమీక్షించాలని, వాటి పురోగతిని పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డీఆర్డీఓ గీత, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ ఇఇ సుదర్శన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా పంచాయతీ అధికారి షరీఫొద్దీన్, ఎంపీడీవోలు, పాల్గొన్నారు.

## ఎస్టిపిపి 800 మెగావాట్
# యూనిట్ పనులు వేగవంతం

**స్థానికులకు ప్రాధాన్యం ఇస్తున్నాం ఈడీ చిరంజీవులు**

**వాస్తవం : జైపూర్**

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో మూడో యూనిట్‌గా నిర్మాణంలో ఉన్న 1x800 మెగావాట్ నూతన ప్లాంట్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నా యని ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చిరంజీవులు తెలిపారు. సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో జీఎం నర్సింహారావు, మదన్ మోహన్ తదితర అధికారులతో కలిసి పనుల పురోగతిని పరిశీలించారు. ప్రస్తుతం కాంక్రీట్, బార్ బెండింగ్, వెల్డింగ్, కార్పెంట్రీ వంటి నైపుణ్య పనులతో పాటు అన్‌స్కిల్డ్ పనులు కూడా 24 గంటలపాటు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ నిర్మాణ బాధ్యతలను సంగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,భారత్ హెవీఎలక్ట్రికల్ లిమిటెడ్ సంస్థలకు అప్పగించినట్లు తెలిపారు. వివిధ ఏజెన్సీల ద్వారా పనులు నిరంతరం జరుగుతున్నాయని, దేశంలోని పలు ప్రాంతాల నుంచి నిర్మాణ సామాగ్రి సరఫరా అవుతోందన్నారు. మొదటి దశలో 2x600 మెగావాట్ ప్లాంట్ నిర్మాణానికి 8 గ్రామాల భూములు సేకరించి భూ నిర్వాసితులకు తగిన పరిహారం చెల్లించినట్లు గుర్తుచేశారు. సివిల్, సర్వీస్ బిల్డింగులు, ఫారెస్ట్, సిహెచ్పి తదితర విభాగాల్లో భూ నిర్వాసితులకు కాంట్రాక్టు పనులు కల్పించామని చెప్పారు. ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, ప్రభావిత గ్రామాల యువత సహకారంతో ఆ యూనిట్లను విజయవంతంగా నిర్మించగలిగామని తెలిపారు. ప్రస్తుతం 2x600 మెగా వాట్ యూనిట్లు సమర్థవంతంగా పనిచేస్తూ పలు అవార్డులు సాధించాయని వెల్లడించారు.ఎస్టిపిపి సిఎస్ఆర్ నిధులతో జైపూర్, పెగడపల్లి తదితర గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. 2x600 మెగావాట్ ప్లాంట్ నిర్వహణలో సుమారు 600 మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. మూడో యూనిట్ 1x800 మెగావాట్ నిర్మాణంలో కూడా ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువతకు, స్థానికులకు



ప్రాధాన్యం ఇస్తూ కమిటీ మార్గదర్శకాల ప్రకారం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని ఈడీ స్పష్టం చేశా రు.కొంతమంది స్వార్థ ప్రయోజ నాల కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని, సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించే నిరాధార ఆరోపణలపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్లాంట్ నిర్మాణం నిర్ణీత గడువులో పూర్తి కావాలంటే అందరూ సహకరించాలని కోరారు.

## అనుమతులేని ట్రాక్టర్ పట్టివేత



**వాస్తవం:ఎల్లారెడ్డిపేట**

ఎల్లారెడ్డిపేట మండలంలోని దూమల గ్రామ శివారులో ఉన్న ఎల్లమ్మ గుడి సమీపంలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు.ఈ ఘటనపై ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే. రాహుల్ రెడ్డి తెలిపారు. సీజ్ చేసిన ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.కాగా, ట్రాక్టర్ డ్రైవర్ సంఘటన స్థలం నుండి పరారైనట్లు పోలీసులు వెల్లడించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.





జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల ప్రకటనల కోసం సంప్రదించండి 8074124190

# శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం

**ఈవో చైర్మన్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోండి**

**వాస్తవం : ఉప్పల్**



రామంతపూర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం చైర్మన్,ఈవో వ్యవహార శైలిపై తీవ్ర ఆక్షేపణలు వ్యక్తం చేస్తూ,సంబంధిత ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో,ఎండోమెంట్స్ కమిషనర్ హనుమంతరావు రామంతపూర్ మాజీ కార్పొరేటర్ బండారు వెంకట్రావు వినతిపత్రం సమర్పించారు.ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం,దేవాలయ చైర్మన్ అనుచిత ప్రవర్తన, మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం,దేవాలయంలోకి మద్యం సేవించి రావడం వంటి చర్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని తెలిపారు.అదేవిధంగా,ప్రసాదాల కోసం వచ్చే సామాగ్రి మాయమవడం,ప్రజా ప్రతినిధులను పట్టించుకోకపోవడం, ఒకే రాజకీయ పార్టీకి చెందిన వారికి ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాలు దేవాలయ పరిపాలనపై అనుమానాలు కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.ఎంతో ప్రాచీనత మహిమ కలిగిన ఈ దేవాలయానికి ఇలాంటి వ్యవహారాల వలన చెడు పేరు వస్తోందని,భక్తుల విశ్వాసాన్ని కాపాడేందుకు సంబంధిత అధికారుల ద్వారా సమగ్ర విచారణ జరిపి తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బండారు వెంకట్రావు,రేవు నరసింహ,సంతోష్ గుప్తా,జగన్ యాదవ్,తాళ్ల బాలకృష్ణ,అంబటి భాగ్యలక్ష్మి నారాయణదాసు,తాళ్ల మంగా,వీణ,స్వర్ణ షిండే,లింగం ముదిరాజ్,కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ మోడల్ గ్రేవ్ యార్డ్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోండి

**త్వరితగతిన పనులు పూర్తి చేయండి**

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**వాస్తవం : ఉప్పల్**



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్‌లోని మోడల్ గ్రేవీ యార్డ్ కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా కి వినతిపత్రం ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,రాధిక గుప్తా మాట్లాడుతూ, చిల్కానగర్ మోడల్ గ్రేవ్ యార్డ్ కి 2 కోట్ల రూపాయల నిధులు శాంక్షన్ కావడం జరిగిందని కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టి సుమారు సంవత్సరంనర సమయం గడిచిన ఇంకా పనులు పూర్తి కాలేదని కాంట్రాక్టర్‌కి ఆరు నెలల సమయంలో పని పూర్తి చేయాలని వర్క్ ఆర్డర్ ఉన్నా కూడా సంవత్సరంనర కాలంలో కూడా పనులు పూర్తి చేపట్టకపోగా పార్ట్ పేమెంట్ బిల్ పొందిన కూడా పనుల జాప్యం జరుగుతుందని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు మూడు నోటీసులు ఇచ్చిన పట్టించుకోకుండా పనులు చేపట్టడం లేదని వెంటనే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని వేరే కాంట్రాక్టర్ తో గ్రేవీ పనులు పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేసి గ్రేవి యార్డ్ ని ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ ఎమ్మెల్యే తెలియజేశారు.సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ రాధిక గుప్తా,వెంటనే జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేసి కాంట్రాక్టర్‌తో వెంటనే పనులు పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి,జల్లి మోహన్,కోకొండ జగన్,ముద్దం శ్రీనివాస్‌యాదవ్,బంటి,శ్యామ్,బాలు, తదితరులు పాల్గొన్నారు.

# సంసద్ క్రీడా మహోత్సవం ప్రారంభం

**యువత క్రీడల్లో ముందుకు రావాలి**

**బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ**

**వాస్తవం : వేములవాడ**



కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నిర్వహిస్తున్న ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వేములవాడ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం వేములవాడ పరిధిలోని 1 వ వార్డు శాత్రాజుపల్లి హైస్కూల్ మైదానంలో ఈ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ చేతుల మీదుగా వాలీబాల్, ఖోఖో, కబడ్డీ వంటి క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ... యువతలో ఆత్మస్థైర్యం, ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు దేశీయ క్రీడలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించాలనే లక్ష్యంతో 2018లో ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా క్రీడా మహోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారని గుర్తుచేశారు. ప్రతి సంవత్సరం ఈ పోటీలు నిర్వహించడం ద్వారా యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తున్నామని అన్నారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు గెలుపు,ఓటములను సమానంగా స్వీకరించి ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలకు చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రోత్సాహం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కౌన్సిలర్లు వంగల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్షులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి

**నివాళులర్పించిన**

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు**



**వాస్తవం : రామగిరి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీ పాదరావు 89వ జయంతి సందర్భంగా సోమవారం రామగిరి మండలం,నాగేపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు తీగల సది ఆధ్వర్యంలో నాగేపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అరటి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ,శ్రీపాదరావు మంథని ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేశారని,వారి జీవితాన్ని పూర్తిగా ప్రజాసేవకుఅంకితం చేశారని కొనియాడారు.వారి ఆశయ సాధన దిశగా తాము కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్,రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోడ్డ బాపన్న,మాజీ జడ్పీటీసీ ఎల్ల రామ్మూర్తి,గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య,మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు పాల్గొన్నారు.

**మంథనిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్**

# శ్రీపాద జయంతి వేడుకలు

**మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ**





**వాస్తవం : మంథని**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి సందర్భంగా మంథని పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాలలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొన్నారు.మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం శానిటేషన్ సిబ్బందికి చీరలు పంపిణీ చేసి వారి సేవలను అభినందించారు.అనంతరం మంథని బస్టాండ్‌లో మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు మాట్లాడుతూ,శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుండటం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు,అనుబంధ సంఘాల నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల గురించిన అవగాహన

సీఐ హెచ్.ప్రభాకర్

వాస్తవం : జూబ్లీహిల్స్

పశ్చిమ మండల పరిధిలోని మధురానగర్ పోలీస్ స్టేషన్ సిఐ హెచ్.ప్రభాకర్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీనివాస్ నగర్ వెస్ట్ కమ్యూనిటీ హాల్లో సైబర్ నేరాల గురించిన అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారతీయజనతా పార్టీ సీనియర్ నాయకులు అట్లూరి రామకృష్ణ, భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షురాలు( శ్రీనగర్ కాలనీ) అనంతలక్ష్మి,,శ్రీనివాస్ నగర్ కాలనీ(వెస్ట్ )అధ్యక్షులువెంకటేశ్వరరావు సెక్రటరీ కె. రవీంద్ర పాల్గొన్నారు. మధురానగర్ పోలీస్ స్టేషన్ సుష్మ( అడ్మిన్ ),భానుచందర్ గౌడ్ ( ఎస్సై ),శివ శంకర్ ( ఎస్సై ), విజయలక్ష్మి (సైబర్ వారియర్),ఉమా (జెడ్ సీసీ సైబర్ వారియర్ ),పెట్రో కార్( 1,2, )బ్లూ కొల్ట్స్ (3) సిబ్బంది,,క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ హెచ్.ప్రభాకర్ మాట్లాడుతూ మీఆధార్ కార్డు అపరిచిత వ్యక్తులకు ఎవరికీ ఇవ్వవద్దని, మీ మొబైల్ లాక్ పాస్వర్డ్



అందరికీ తెలిసే విధంగా ( లవ్ సింబల్, 1,2,3,4 లాగా, ఎస్ అని )ఉంచుకోవద్దని, ఊహించని పాస్వర్డ్ వాడాలని కార్యక్రమంలో పాల్గొన్న కాలనీవాసులను కోరారు.కేటుగాళ్లకు సైబర్ నేరాలను చేసే వాళ్లకు ఎవరైనా ఒకటేనని ( పై స్థాయి నుంచి నుంచి చిన్న ఉద్యోగాలు చేసే వాళ్ల వరకు) నని అన్నారు. వారు వారి మాయ మాటలతో బురిడీ కొట్టించి సైబర్ నేరాలు చేస్తారని అన్నారు. మీకు తెలియకుండానే వారి మాయ మాటల తో మీ అకౌంట్లో డబ్బుని మాయం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో 250 కి పైగా కాలనీవాసులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో చైన్ స్నాచింగ్ నిందితుల అరెస్ట్

వాస్తవం : మియాపూర్

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసును ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశామని మియాపూర్ డిఐ రమేష్ నాయుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన 36 ఏళ్ల గృహిణి గత నెల 25న మియాపూర్‌లోని వశిష్ట జూనియర్ కళాశాలలో చదువుతున్న తన కుమార్తెను కలిసేందుకు వచ్చారు.అదే రోజు మధ్యాహ్నం కళాశాల రోడ్‌లో బస్ స్టాప్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా, వెనుక నుంచి బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడలో ఉన్న సుమారు 70 గ్రాముల మంగళసూత్రం గొలుసును అకస్మాత్తుగా లాగి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనలో గొలుసులో సుమారు 10 గ్రాముల బంగారు భాగాన్ని బలవంతంగా లాగి తీసుకెళ్లగా, మిగిలిన సుమారు 60 గ్రాముల భాగం ఆమె చీరలో చిక్కుకుని ఆమె వద్దే ఉంది.ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు సాంకేతిక ఆధారాలపై దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించారు. పైపులైన్ రోడ్ ప్రాంతంలో నివసిస్తున్న ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన అభయ్ కుమార్ ధుబే (30), ఆకాశ్ కుమార్ రాజక్ (18)లను అరెస్ట్ చేశారు.పోలీసుల దర్యాప్తులో నిందితులు ఫుడ్ డెలివరీ బాయ్స్‌గా పని చే



స్తూ, ఒంటరిగా కనిపించే మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్నట్లు వెల్లడైందన్నారు. చైన్ స్నాచింగ్‌కు ఉపయోగించిన బైక్ ఆధారంగా వారిని అదుపులోకి తీసుకుని, దొంగిలించిన 10 గ్రాముల బంగారు ఆభరణాన్ని స్వాధీనం చేసుకున్నారు.చైన్ స్నాచింగ్ ఘటనల నేపథ్యంలో పోలీసులు ప్రజలకు పలు సూచనలు చేశారు. రోడ్డుపై నడిచేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ద్విచక్ర వాహనాలు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టగలమని పోలీసులు పేర్కొన్నారు.

# కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు

వాస్తవం : సంగారెడ్డి

నూతనంగా ఎన్నుకోబడిన పదో వార్డు కౌన్సిలర్ రెడ్డి తన సొంత డబ్బులతో కాలనీలోని ముఖ్యమైన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వివేకానంద నగర్ లోని ముఖ్యమైన వీధి మలుపుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నందుకు కాలనీ వాసులందరూ కృతజ్ఞతలు తెలిపారు. పదో వార్డుకు సంబంధించి సమస్యలన్నీ ఒకటిగా పరిష్కరిస్తానని మొదటి ప్రాధాన్యతగా వివేకానంద నగర్ కాలనీ వా సుల విజ్ఞప్తి మేరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశాను అని పదో వార్డు కౌన్సిలర్ అయినటువంటి సురేష్ రెడ్డి తెలిపాడు ఇకముందు ఏ సమస్యలు ఉన్నా ప్రాధాన్యతా పరంగా అన్ని సమ స్యలను పరిష్కరిస్తానని కాలనీ వాసులకు తెలిపారు. ఈ



కార్యక్రమంలో ప్రభు కాంత శ్రవణ్ కుమార్ గౌడ్ నరోత్తం రెడ్డి సాయి అవినాష్ గౌడ్ పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి పోస్టర్ మేళాలో మోడల్ స్కూల్

# అనంతారం విద్యార్థికి ద్వితీయ స్థానం



వాస్తవం : తిరుమలగిరి

యౌవనదశ, హెచ్ఐవీ/ఎయిడ్స్ మరియు జీవన నైపుణ్యాలు అనే ముఖ్యమైన అంశంపై నిర్వహించిన జిల్లా స్థాయి పోస్టర్ మేళా పోటీలో టీజీ మోడల్ స్కూల్ అనంతారం విద్యార్థి జె. భార్గవ్ (9వ తరగతి) ప్రతిభ కనబరచి ద్వితీయ స్థానం సాధించాడు. సమాజంలో అవగాహన పెంపొందించడానికి అవసరమైన సందేశాలను సృజనాత్మకంగా,ఆకర్షణీయంగా తన పోస్టర్ ద్వారా వ్యక్తపరిచిన భార్గవ్‌ను న్యాయనిర్ణేతలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. సంజీవ్ కుమార్ విద్యార్థి ప్రతిభను ప్రశంసిస్తూ, "యువతలో ఆరోగ్య అవగాహన మరియు జీవన నైపుణ్యాలపై స్పష్టమైన అవగాహన ఉండటం అత్యంత అవసరమన్నారు. భార్గవ్ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయులు జమీలా బేగం,బి.మోహన్,ఎన్ రాజు, తల్లిదండ్రులు, విద్యార్థులు భార్గవ్ సాధించిన విజయంపై ఆనందం వ్యక్తం చేశారు.

# నిరుపేదలకు సేవ

బండారిలక్ష్మణ్,బండారి రాజేశ్వరి మెమోరియల్ ట్రస్ట్



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

నిరుపేదలకు సేవ చేయడమే లక్ష్యంగా తన తల్లి బండారి రాజేశ్వరి జ్ఞాపకార్థం ట్రస్ట్ స్థాపించి నట్లు బండారి లక్ష్మణ్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి మండలాలకు చెందిన 30మంది నిరుపేదలకు శ్రీ కిరణ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి ప్రత్యేక వైద్య నిపుణుడు డాక్టర్ పాశం మహేష్ చే ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించి, మందులు అందజేసినట్లు ఆయన తెలిపారు. గతంలోనూ బండారి రాజేశ్వరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులతో పాటు పలువురికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించామని, రానున్న రోజుల్లోనూ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తామని లక్ష్మణ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ కిరణ్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




# కాంగ్రెస్ హామీల్లో పూర్తిగా వైఫల్యం

**వంటేరు ప్రతాప్ రెడ్డి**
**హైదరాబాద్ బ్రాండ్‌కు దెబ్బతీస్తున్న రేవంత్ పాలన**
**మూసీ పేరిట లక్షా 40 వేల ఇండ్ల కూల్చివేత యత్నం**
**పేదల జీవితాలతో చెలగాటం మానుకోవాలి**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆరోపించారు.సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం నిలిచిపోయాయని విమర్శించారు. తెలంగాణకు తలమానికమైన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసే విధంగా రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతోందనిమండిపడ్డారు. హైడ్రా చర్యలు,మూసీ నది ప్రక్షాళన పేరుతో సాధారణ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.మూసీ నది అభివృద్ధి పేరుతో లక్షా 40 వేల ఇళ్లను కూల్చేందుకు ప్రభుత్వం పూనుకుందని, దీనివల్ల లక్షల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందని తెలిపారు.ఈ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.పేదల ఇళ్లపైనే చర్యలు తీసుకుంటూ,పెద్ద హోటళ్లు,రిసార్ట్లపై చర్యలు లేవని ఆరోపించారు. ధనవంతులతో సెటిల్మెంట్ రాజకీయాలు సాగిస్తున్నారని విమర్శించారు.ప్రజల సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగుతోందని అన్నారు.రేవంత్ రెడ్డి విధానాల వలన హైదరాబాద్‌లో వ్యాపార రంగం దెబ్బతిన్నదని, రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని పేర్కొన్నారు. పెట్టుబడిదారులు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు వెనకడుగు వేస్తున్నారని తెలిపారు. మెట్రో విస్తరణలో పురోగతి లేదన్నారు.లార్సెన్,టూబ్రో సంస్థపై ఒత్తిడి తెచ్చి వసూళ్ల రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.



ఆ సంస్థకు చెందిన భూములను విక్రయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం విస్మరించిందని తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కక్షపూరిత రాజకీయాలను మానుకోవాలని డిమాండ్ చేశారు.పేదల జీవితాలతో చెలగాటమాడిన ఏ ప్రభుత్వం కూడా నిలబడదని హెచ్చరించారు.

### విద్యార్థులు భయం వీడి

# నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

**వాస్తవం : చిగురుమామిడి**



భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలు నిజం చేయడం కోసం ప్రతి విద్యార్థి తమ వంతు కృషి చేయాలని వ్యక్తిత్వ వికాస శిక్షకులు బోయిని సంపత్, శ్రావణ్,అయిలపాక సాగర్ లు విద్యార్థులకు సూచించారు.సోమవారం చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి విస్డం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో సంపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులను పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎనిమిది తొమ్మిది పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షకులు మాటాడుతూ ప్రతి విద్యార్థి తనలో ఉన్న భయాన్ని తీసివేసి జీవితంలో ఒక నిర్దిష్టమైన లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు.లక్ష్యాన్ని సాధించడానికి సరైన ప్రణాళిక వేసుకోవాలని సూచించారు.పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు అంటే భయాన్ని పక్కకు పెట్టి చదువుపై మక్కువతో ఎక్కువ మార్కులు సాధించడానికి ప్రయత్నించాలన్నారు. ఉన్నత ర్యాంకులు సాధించి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.వ్యక్తి అభివృద్ధే దేశ అభివృద్ధి అని విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**డిసి సమ్మయ్య**

**వాస్తవం : రాజేంద్రనగర్**

నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య హోటల్, రెస్టారెంట్లు, ఫుడ్ షాప్ ల యాజమాన్యాలకు హెచ్చరించారు. సోమవారం అత్తాపూర్ లోని హైదర్‌గూడా చౌరస్తాలో పలు హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారి సౌమ్యా రెడ్డి, జిహెచ్ఎంసి సిబ్బంది తో కలిసి ఆయన తనిఖీలు చేశారు. తనిఖీలలో భాగంగా గోల్డెన్ ప్యాలెస్ హోటల్ లో సేకరించిన ఫుడ్ శాంపిల్స్ ని లాబ్ కు పంపించారు. ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా వ్యాపారాలను కొనసాగిస్తున్న హోటళ్లపై నిఘా పెట్టామని తెలిపారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఎప్పటికప్పుడు తనిఖీలను చేపడుతున్నామన్నారు. ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించని హోటళ్లకు నోటీసులు జారీ చేసి లైసెన్సులను రద్దు చేసేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన హోటళ్లపై భారీ జరిమానాలతో తోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.



# బైక్ దొంగలు అరెస్ట్



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

గొల్లపల్లి గ్రామానికి చెందిన మిరుదొడ్డి విష్ణు (22). ఇంటి ముందు నిలిపిన బైక్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా బైక్‌ను దొంగిలించిన గుగ్గిళ్ల నరేష్ బొప్పాపూర్ బొడ్డు నిఖిల్ గ్రామం తిమ్మాపూర్ అనే ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం, గుగ్గిళ్ల నరేష్ గతంలో లింగన్నపేట గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంటిలో దొంగతనం కేసులో జైలు శిక్ష అనుభవించి వచ్చాడు. అలాగే బొడ్డు నిఖిల్ గతంలో అశ్విని హాస్పిటల్ లో మొబైల్ ఫోన్ దొంగతనం కేసులో జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.నిందితుల వద్ద నుంచి దొంగిలించబడిన బైక్‌ను స్వాధీనం చేసుకుని, వారిని గౌరవ న్యాయమూర్తి సమక్షంలో హాజరు పరచగా కోర్టు రిమాండ్ విధించింది.

### నేరాల నియంత్రణలో

# సీసీ కెమెరాలు కీలక పాత్ర



**వాస్తవం : దౌల్తాబాద్**

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తొగుట సీఐ లతీఫ్ అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలం కొనాయిపల్లి గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రతను కాపాడటంలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గమనించడంలో సీసీ కెమెరాలు సమర్థవంతంగా పనిచేస్తాయని అన్నారు. ప్రజలు తమ ఇల్లు,దుకాణాలు,కార్యాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఇది కేవలం భద్రత కోసమే కాకుండా సమాజంలో నేరాలకు అడ్డుకట్ట వేయడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యాన్ని పెంచుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్,ఎస్ఐ అరుణ్ కుమార్,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు అల్లిశేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్ శ్యామల, వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.




# ఇసుక తరలింపు

# అక్రమమా? సక్రమమా?



**సక్రమమైతే ఇసుక ట్రాక్టర్ల అతివేగమెందుకు?**

**వాస్తవం : చిగురుమామిడి**

మండలంలోని రామంచ మోయ తుమ్మెద వాగు నుండి ఇసుక తరలింపును సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం, చుట్టు పక్కల గ్రామాలకు ఇసుక రవాణా అడ్డు అ దుపు లేకుండా రామంచకు చెందిన ట్రాక్టర్లతో రవాణా చేస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్లకు తరలిస్తున్నామనే నెపంతో ఇసుక దందా వ్యాపారులు రోడ్లపై ఇసుక ట్రాక్టర్లు అతి వేగంగా నడుపుతూ పెట్రేగిపోతున్నారు.రామంచ గ్రామం నుండి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు ఇందుర్తి గాగిరెడ్డిపల్లె సుందరగిరి బొమ్మనపల్లి నవాబుపేట కొండాపూర్ తదితర గ్రామాల గుండా హుజురాబాద్, హుస్నాబాద్ పట్టణాలతో పాటు ఆ వైపుగా ఉన్న గ్రామాలకు ఇసుక ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నారు. ఇసుక రవాణా చేస్తున్న క్రమంలో ట్రాక్టర్ల డ్రైవర్లు గ్రామాల్లో సెల్ ఫోన్ మాట్లాడుతూ అతివేగంగా ట్రాక్టర్లు నడపడంతో ఆయా గ్రామాల ప్రజలు రోడ్లపైకి రావాలంటే తీవ్ర భయానికి గురవుతున్నారు.ముఖ్యంగా ఉదయం పూట పాఠశాలలకు వెళ్లే సమయంలో అయితే ట్రాక్టర్లు ఒకే సారిగా నాలుగైదు దూసుకు రావడంతో పాఠశాలలకు వెళ్లాలంటే పిల్లలు వారి తల్లిదండ్రులు భయపడుతున్నా రు.ఇక సంబంధిత అధికారులు మాత్రం అతివేగంపై పట్టింపు లేకుండా ఉన్నారు.రెవెన్యూ, పోలీసు అధికా రులు ఇసుక ట్రాక్టర్ల నియంత్రణపై చర్యలు తీసుకో కపోవడంతో ఆయా గ్రామాల్లో ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇసుక సక్రమంగా తరలించేదైతే అతివేగమెందుకని, ట్రాక్టర్ల డ్రైవర్లు ముఖం కనపడకుండా ముసుకులు ధరించి అతి వేగంతో ట్రాక్టర్లు నడపడమెందుకని, ట్రాక్టర్లు వెళ్లే క్రమంలో ఓనర్లు ముందుగా గస్తీగా వెల్లడమెందుకని ఆయా గ్రామాల ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు,ట్రాక్టర్ల యజమానులు డ్రైవింగ్ లైసెన్స్,నైపుణ్యం లేని మైనర్ లతో డ్రైవింగ్ చేయిస్తున్నారని,ట్రాక్టర్లు ఒకదాని వెంట ఒకటి వరుసగా అయిదారు ట్రాక్టర్లు వస్తున్నాయని ఇలా రోజు ఆయా గ్రామాల గుండా 60 నుంచి 80 ట్రాక్టర్ల అంచనగా వెళుతున్నాయని ప్రజలు తెలుపుతున్నారు.ప్రమాదాలు జరగక ముందే సంబంధిత పోలీసు,రెవెన్యూ అధికా రులు ఇసుక ట్రాక్టర్ల అతివేగాన్ని నియంత్రించి గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**గ్రామాల్లో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు**



**మంద శ్రీనివాస్ చిగురు మామిడి మండల దళిత నాయకుడు.**

మండలంలోని వివిధ గ్రామాల గుండా వెళుతున్న ఇసుక ట్రాక్టర్ల వేగానికి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక రవాణా చేయడాన్ని స్వాగతిస్తున్నాం.కానీ ఆ నెపంతో అడ్డు అదుపు లేకుండా ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లు సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా ట్రాక్టర్లు నడుపుతున్నారు.మైనర్లు,డ్రైవింగ్ నైపుణ్యం లేని వారిచే ట్రాక్టర్ల యజమానులు డ్రైవింగ్ చేయిస్తున్నారు. సంబంధిత స్థానిక పోలీస్, రెవెన్యూ అధికారులు ఇసుక ట్రాక్టర్ల యజమానులకు, డ్రైవర్లకు ప్రమాదాలు జరగకుండా అతివేగంపై అవగాహన కల్పించాలి,అతివేగాన్ని నియంత్రించే చర్యలను అధికారులు చేపట్టాలి.

.............................

**ఇసుక ట్రాక్టర్ల అతివేగాన్ని నియంత్రించాలి**



ఇసుక ట్రాక్టర్ల అతివేగాన్ని సంబంధిత శాఖ అధికారులు నియంత్రించాలి. గ్రామాల్లో ట్రాక్టర్లను డ్రైవర్లు వేగంగా నడపడంతో ట్రాక్టర్లు ఢీకొని కుక్కలు చనిపోయిన సంఘటనలు ఏర్పడుతున్నాయి. ఇక రోడ్లపై మనుషులకు ప్రమా దాలు జరిగే పరిస్థితులు నెల కొన్నాయి. ప్రజలు రోడ్డుపైకి రావాలంటే భయాందోళన చెందుతున్నారు. ఇసుక ట్రాక్టర్ల వలన ప్రమాదాలు జర గక ముందే అధికారులు చర్యలు తీసుకోవాలి.

**బోయిని సతీష్.**

**ఎంఆర్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు.నవాబుపేట**



# ప్రతి విద్యార్థి తన కలలను స్పష్టంగా గుర్తించాలి

**లక్ష్యాన్ని నిర్ణయించుకుని నిరంతర సాధన చేయాలి**

**ఎం. శ్రీపాదరం**

**మర్కుక్ : వాస్తవం**

ప్రతి విద్యార్థి తన కలలను స్పష్టంగా గుర్తించుకుని ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకుని ఆ దిశగా నిరంతర సాధన చేయాలని ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ ఎం. శ్రీపాదరం సూచించారు. సోమవారం మండల పరిధిలోని పాములపర్తి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మోటివేషన్ తరగతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యసాధనలో స్పష్టత,క్రమశిక్షణ, సమయపాలన,స్వీయనమ్మకం వంటి విలువలు విజయానికి కీలకమని వివరించారు."ప్రతి విద్యార్థి తన కలలను స్పష్టంగా గుర్తించాలి.లక్ష్యాన్ని నిర్ణయించుకుని నిరంతర కృషి చేస్తే విజయం ఖాయం.అపజయాలు విజయానికి పునాది రాళ్లుగా భావించాలి" అని పేర్కొన్నారు.చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం,నైతిక విలువలు, సమాజంపై బాధ్యతాభావం పెంపొందించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ప్రభావానికి లోనుకాకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు హితవు



పలికారు.కార్యక్రమంలో పీఆర్టీయూ సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. ఉపాధ్యాయుల మార్గనిర్దేశనం, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల పట్టుదల కలిసివస్తే పదవ తరగతిలో 100% శాతం ఫలితాలు సాధ్యమవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ శ్రీపాదరావు జయంతి

**నివాళి అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్,స్వర్గీయ దుద్దిళ్లశ్రీపాదరావు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించగా,రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీపాదరావు చిత్ర పటానికి కలెక్టర్ గరిమ అగ్రవాల్,అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి ఎం రాందాస్,ఆయా శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

వాస్తవం : పెద్దపల్లి

సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలలో డిసిపి రాంరెడ్డి తో కలిసి పాల్గొన్నారు. దుదిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి దుదిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల శ్రీపాదరావు అని, న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగాని, నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాద రావు అని అన్నారు. మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యంశాల



నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక మంది స్థానిక నాయకుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని, అదే రీతిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేటలో భక్తి శ్రద్ధలతో కాముని దహనం



వాస్తవం : అందోల్

జోగిపేట పట్టణపురోహితుల సూచన మేరకు ఆందోల్- జోగిపేట మున్సిపల్ పరిధిలో10వ వార్డులో కామ దహనం భక్తిశ్రద్ధలతో జరిగింది. అనతిగా వస్తున్న ఆచారం ప్రకారం కాముని దహన కార్యక్రమంను స్థానిక శ్రీ మాణిక్య ప్రభు మందిర్ కూడలి వద్ద ఆదివారం అర్ధరాత్రి ఆ వార్డు మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గత దశాబ్దాల కాలంగా అదే కూడలిలో కాముని దహనం చేయడం ఆనవాయితీ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కాముడి దహనం చేశారు. వార్డుకు చెందిన పెద్దలు యువకులు భారీ సంఖ్యలోపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గొల్ల శరత్ బాబు, బీర్ల శంకర్, ఉలువల సతీష్, వడ్ల నాగభూషణం, ఊస మాణిక్యం, నాగేష్ మాసగొని, రవి, జోగినాథ్, నాగరాజ్, మల్లేశం, రాముచందర్ ప్రభాకర్, సుధాకర్, శ్రీను, లడ్డు, పురుషోత్తం, మహేష్, అంజి, శివకుమార్, లక్ష్మణ్, సంతోష్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటేలో రాహుల్ విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ

### ఆత్మ రక్షణ విద్యతో పాటు చదువులోనూ విద్యార్థులు ముందుండాలి
### వ్యవస్థాపకురాలు డాక్టర్ ప్రతిభ

చర్ల : వాస్తవం

ఆత్మ రక్షణ విద్యతోపాటు చదువులోనూ విద్యార్థులుమంచి ప్రతిభ ప్రావీణ్యత సాధించాలని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం వ్యవస్థాపకురాలు డాక్టర్ ప్రతిభ ఆకాంక్షించారు. జాతీయ స్థాయి కరాటే పోటీల్లో చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. సుమన్ చోటాఖన్ కరాటే డో మరియు స్పోర్ట్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఆరుగురు రాహుల్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా వారికి సోమవారం పాఠశాల ఆవరణలోముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల వ్యవస్థాప కురాలు డాక్టర్ ప్రతిభ విద్యార్థులకు స్వయంగా బెల్టులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ డీఎన్ కుమార్, డాక్టర్ ప్రతిభ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టీవీపీసీ శాస్త్రి లు కరాటే మాస్టర్ ముత్తు 7 వ డాన్ బ్లాక్ బెల్ట్, మరియు జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయి గుర్తింపు పొందిన విద్యార్థుల వివ



రాలు: ఎన్. లేఖ్య శ్రీ, 5వ తరగతి బ్రౌన్ బెల్ట్ , కె. రీతన్య, 4వ తరగతిబ్లూ బెల్ట్, కె. షణ్ముఖ 3వ తరగతి బ్లూ బెల్ట్, వై. దమరుతి 5వ తరగతిబ్లూ బెల్ట్, సహస్ర 5వ తరగతి బ్లూ బెల్ట్, యశస్విని 5వ తరగతి గ్రీన్ బెల్ట్ ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిభ మాట్లాడుతూ. తమ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి ప్రమాణాలతో కరాటేలో రాణించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఆత్మరక్షణ విద్యలతో పాటు చదువులోనూ విద్యార్థులు ముందుండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సి పాల్ వర్మరాజు, సీనియర్ ఉపాధ్యాయులు ఎంవీవీఎల్ నరసింహ రావు, బోసు బాబు, క్రాంతి కుమార్, శ్రీధర్ బాబు, ఆనంద్ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# క్రీడల్లో తిగుల్ పేరును నిలపాలి

### స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు
### క్రీడలు మానసిక ఉల్లాసనికి దోహదం
### గ్రామ సర్పంచ్ రజిత పరశురామ్
### గజ్వేల్ న్యూరో డా. శ్రీకాంత్ రెడ్డి

వాస్తవం : జగదేవపూర్

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, తిగుల్ పేరును జాతీయస్థాయిలో మారు మోగేలా యువత క్రీడల్లో రాణించాలని గజ్వేల్ న్యూరో వైద్యుడు శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రజిత పరుశురాం అన్నారు. తిగుల్ స్పోర్ట్స్ క్లబ్, గజ్వేల్ న్యూరో సంయుక్త ఆధ్వర్యంలో జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో జిల్లాస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలను నిర్వహించారు. ముందుగా సర్పంచ్ రజిత పరుశురాం, గజ్వేల్ న్యూరో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ఎం.డి భానుచందర్ క్రీడాజ్యోతి వెలిగించారు. క్రీడా పోటీలకు జిల్లాలోని వివిధ గ్రామాల నుండి మొత్తం 46 టీమ్‌లు హాజరయ్యాయి. వాలీబాల్ క్రీడా పోటీల్లో ప్రథమ స్థానంలో గజ్వేల్ న్యూరో తిగుల్ వాలీబాల్ జట్టు నిలువగా, ద్వితీయ స్థానంలో అహ్మదిపూర్ వాలీబాల్ జట్టు నిలిచింది. క్రీడా పోటీలో గెలిచిన వారి గెలిచిన జట్లకు ప్రథమ బహుమతిగా రూ. 15000 నగదు, ద్వితీయ బహుమతిగా రూ. 10,000 నగదు తోపాటు షీల్డ్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాలకు తిగుల్ గ్రామం పుట్టినిల్లు అని, ఎంతో మందిని క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఘనత గ్రామానికి ఉందన్నారు. నేటి యువత స్పోర్ట్స్ క్లబ్ ఏర్పాటు చేసి మళ్ళీ క్రిడలో గ్రామానికి పూర్వ వైభవం తీసుకరావడం గొప్ప విషయమన్నారు. యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. అలాగే క్రీడాల వల్ల యువత మధ్య స్నేహ భావం ఏర్పడుతుందన్నారు. క్రీడాలకు ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పి ఏ సి ఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య, పి ఈ టి రాజిరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు



సుధాకర్ రెడ్డి, ఎల్లయ్య, భానుప్రకాష్ రావు, బిక్షపతి, రామ చంద్రారెడ్డి, వివిధ పార్టీల నాయకులు కృష్ణ మూర్తి, దయానంద్ రెడ్డి, అశోక్, ఎల్లారెడ్డి, మల్లేశం, మహేష్, కర్ణాకర్ రెడ్డి, ప్రవీణ్, యాదగిరి, ఐలయ్య, ఉపాధ్యాయులు శంకర్, నరేష్, జర్నలిస్టులు రాంప్రసాద్ రావు, చిన్ని కృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, కార్యదర్శి కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల మౌలిక వసతులకు పూర్వ విద్యార్థుల చేయూత

**చేబర్తి జెడ్పీహెచ్ఎస్‌కు వాటర్ ప్యూరిఫైర్ అందజేత**
**ప్రారంభించిన ఎస్సై దామోదర్ స్వచ్ఛమైన నీరు ఆరోగ్యానికి మేలు**

**మర్కుక్ : వాస్తవం**



పాఠశాలలో చదివిన అనుబంధాన్ని స్మరించుకుంటూ 1995లో ఐదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమని మార్కుక్ ఎస్సై దామోదర్ అన్నారు.మండల పరిధిలోని చేబర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గ్రామానికి చెందిన 1995 లో ఐదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాఠశాల విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో తమ సొంత నిధులతో ప్యూరిఫైర్‌ను ఏర్పాటు చేశారు.ఎస్సై దామోదర్ గ్రామ సర్పంచ్ యాదగిరితో కలిసి ప్యూరిఫైర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పరిశుభ్రమైన తాగునీరు విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని, ఆరోగ్యం బాగుంటే చదువులోనూ మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ముఖ్యంగా పదవ తరగతిలో 100 శాతం ఫలితాల సాధనకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు.పాఠశాల మౌలిక వసతుల కల్పనలో పూర్వ విద్యార్థులు భాగస్వాములు కావడం ఇతరులకు ఆదర్శమని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్యూరిఫైర్ ఏర్పాటు వల్ల విద్యార్థులకు వేసవి కాలంలో శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని వసతుల కోసం పూర్వ విద్యార్థులు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు రాజిరెడ్డి,ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి,విశ్వేశ్వర్ రెడ్డి,వెంకట్,రాజయ్య,కృష్ణ,గౌతమి, పూర్వ విద్యార్థులు పి.ఆంజనేయులు,కె.జగన్,ఈ.బాల్ నర్సయ్య,ఎస్.వెంకటేష్,కె.లాలయ్య,కె.కృష్ణ, బి.బ్రహ్మచారి,గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్,వార్డు సభ్యులు పోయిల లావణ్య ఆంజనేయులు,శ్యామ్ సుందర్, కనకయ్య,శేఖర్,విజయ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**చందుర్తి పశువైద్యాధికారిని నియమించాలి**
**మిగులు ఉప కాలువల నిర్మాణాలు చేయాలి**

**వాస్తవం : చందుర్తి**



చందుర్తి మండలంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ..చందుర్తి మాజీ ఎంపీపీ, రైతు సంక్షేమ సంఘం మండల శాఖ అధ్యక్షులు చిలక పెంటయ్య సోమవారం జిల్లా అధికారులకు వినతిపత్రం సమర్పించారు.చందుర్తి మండల కేంద్రంలో వెటర్నరీ డాక్టర్, కాంపౌండర్, అటెండర్ మూడు పోస్టులు ఖాళీగా ఉన్నవని,గతంలో పనిచేసినడాక్టర్ బదిలీపై వెళ్లిన ఇప్పటికీ వేరే డాక్టర్ కి ఇక్కడికి రాలేదని, కాంపౌండర్ లేదు అటెండర్ లేదని కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు.జిల్లా వెటర్నరీ ఏడి లేనందున సూపర్డెంట్ కి వినతిపత్రం ఇచ్చినామని, మిగిలిపోయిన ఉప కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సంతోష్ ప్రకాష్ కి వినతి పత్రం ఇచ్చామని, పనులు పూర్తయితే 50 మంది రైతులకు సాగునీరు అందే అవకాశం ఉందని రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చిలక పెంటయ్య కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్రి రాజు, లక్కర్సు మహేష్, దుద్యాల లచ్చిరెడ్డి, మర్రి చిన్న రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**ప్రజావాణికి 164 దరఖాస్తులు స్వీకరణ**
**అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, 164 దరఖాస్తులు వచ్చాయని,జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రకటించారు.ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 61,గృహ నిర్మాణ శాఖకు 25,జిల్లా పంచాయతీ కార్యాలయం, డీఆర్డీఓకు 13 చొప్పున,సంక్షేమ శాఖకు 9,ఉపాధి కల్పన శాఖకు 8,ఎండీ సెస్ 5,మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ 4 చొప్పున, ఆబ్కారీ శాఖ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు మూడు చొప్పున, పౌర సరఫరాల శాఖ,విద్యా శాఖ,వైద్య శాఖ, ఆర్ అండ్ బికి రెండు చొప్పున,జిల్లా వ్యవసాయ శాఖ, రవాణా శాఖ,డీఎం ఆర్టీసీ సిరిసిల్ల,శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈఓ,నీటి పారుదల శాఖ, మిషన్ భగీరథ,మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ కార్యాలయానికి 1 చొప్పున వచ్చాయని వివరించారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డంనగేష్,ఆయా శాఖల అధికారులు,పాల్గొన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190





**మనోహరాబాద్ ఎంపీడీవోగా**

## పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రీతి రెడ్డి



**వాస్తవం : మనోహరాబాద్**

నార్సింగ్ మండలం నుండి బదిలీపై మనోహరాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి నూతన ఎంపీడీవో గా నియమితులైన ప్రీతి రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.తెలంగాణ పంచాయతీ కార్యదర్శిల జిల్లా ఫోరం అధ్యక్షులు కాయితి సంతోష్ ఆధ్వర్యంలో కార్యదర్శులు అంతా కలిసి ఎంపీడీవో ప్రీతి రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి శ్రీనివాస రెడ్డి,సూపరింటెండెంట్కృష్ణమూరి మనోహరాబాద్ మండలం అధ్యక్షులు బండి రమేష్,జిల్లా కార్యవర్గం సభ్యులు వైస్ ప్రెసిడెంట్ రజిత,జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్,ముఖ్య సలహాదారుడు వేణుగోపాల్ రెడ్డి,వీరితో పాటు మనోహరాబాద్ మండల పంచాయతీ కార్యదర్శులు,మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**టీఎస్ యుటిఎఫ్**

## మండల అధ్యక్షత సభ్యత్వానికి రాజీనామా

**వాస్తవం : చందుర్తి**



టి ఎస్ యు టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకత్వ వ్యవహారాలపై నిరసన వ్యక్తం చేస్తూ చందుర్తి మండలశాఖ అధ్యక్షుడు మొలిగే శంకరయ్య తన పద వికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు.ఇటీవల టి ఎస్ సి యు టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకత్వ నియామకాల విషయంలో రాష్ట్ర కమిటీ, జిల్లా నాయకత్వం అప్రజాస్వామిక విధానాలను అనుసరించిందని శంకరయ్య ఆరోపించారు.సంస్థలో పారదర్శకత, సభ్యుల అభిప్రాయాలకు గౌరవం, ప్రజాస్వామ్య పద్ధతులు పాటించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అవి పాటించబడలేదని పేర్కొన్నారు.అందుకే సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు శంకరయ్య ప్రకటించారు.

## హోళీ వేడుకల్లో విద్యార్థులు



**వాస్తవం : ముప్కాల్**

నిజామాబాదు ముప్కాల్ మండల కేంద్రంలోని న్యూ హరిజోన్స్ పాఠశాలలో హోలీ పండగను పురస్కరించుకుని సోమవారం రోజు పాఠశాల మైదానంలో హోలీ వేడుకలు జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు ఒకరినొకరు రంగులు పూసుకుని హోలీ వేడుకల్ని ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ భూస రత్నాకర్ విద్యార్థులకు హోలీ విశిష్టతను తెలియపరిచారు.కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భూస రత్నాకర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదల పెన్నిధి చెన్నూర్ లయన్స్ క్లబ్

వాస్తవం : చెన్నూర్ ఆర్సి



సోమవారం చెన్నూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. నిరుపేదలకు కంటిచూపులు ప్రసాదిస్తున్న చెన్నూరు లయన్స్ క్లబ్‌డాక్టర్ భాస్కర్ మడేకర్ ఉదార నేత్ర వైద్య శాల రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో వైస్ చైర్మన్ చిదుర సురేష్ సహకారం తో చెన్నూర్ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జాడి తిరుపతి ఆధ్వర్యంలో ర్పాటుచేసిన ఉచిత నేత్ర శిబిరంలో 68మంది హాజరుకాగా,వారికి బీపీ, షుగర్ పరీక్షలు చేయడం జరిగింది., కంటి చూపుతో బాధపడుతున్న అర్హతగల49 మందిని గుర్తించి వారిని ఉచిత కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి దవాఖానకు తరలించడం జరుగుతుంది అని ఆసుపత్రి ప్రతినిధి ప్రభాకర్ ప్రకటించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా వారికి ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ లయన్ మోధుంపురం వెంకటేశ్వర్ ,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ జాడి తిరుపతి, కార్యదర్శి లయన్ సొడం శ్రీనివాస్, కోశాధికారి లయన్ నిమ్మల సాగర్, లయన్ జక్కుల సత్యనారాయణ, లయన్ పల్లె సతీష్ గౌడ్, లయన్ ఎన్నం సతీష్, లయన్ బుద్ధారపు ప్రకాష్ బాబు, లయన్ కొత్తూరు దుర్గా ప్రసాద్,రావుల మధుకర్, కొమ్మెర నవీన్,మోర్ల మధుకర్,తుమ్మ శ్రీపాల,లట్టి రాజాబాపు,రవితేజ,శ్రీదర్,అనిల్,జశ్వంత్,పవన్,గాదె పవన్,గంగాధర్,మహేంద్ర,రామకృష్ణ,పి హెచ్ సి అంగరాజుపల్లి సిబ్బందిజి స్రవంతి ఎమ్మెల్ హెచ్ పి,, ఎం ఉమారాణి ఎమ్మెల్ హెచ్ పి, బి స్వరూప ఎంపీహెచ్ఏ-ఎఫ్,వి సంపూర్ణ ఎంపీహెచ్ఏ-ఎఫ్,సరిత ఆశ,ఏ లక్ష్మి ఆశ,తదితరులు పాల్గొన్నారు

# అలుపెరగని ప్రజాసేవకుడు డి ఎస్ ఆర్ కె ప్రసాద్

వాస్తవం : శేర్లింగంపల్లి





గత 20 సంవత్సరాలుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలో ప్రజలకు విశిష్ట సేవలను అందిస్తూ, రాజకీయ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా అనేక సేవాకార్యక్రమాలు చేపట్టి, ప్రజలతో ప్రతి రోజు మమేకమై ప్రజల అవసరాలు తీర్చడం ఆయనకు అలవాటుగా మార్చుకున్న వ్యక్తి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ప్రసాద్స్ ఫౌండేషన్ స్థాపించి, స్వైన్ ఫ్లూ మందులు దగ్గరనుంచి, కరోనా వాక్సినేషన్స్ వరకు,అర్హులయిన వారికి రేషన్ కార్డ్స్,పెన్షన్స్ ఇప్పించడం కరోనా సమయంలో ఉచిత మందుల పంపిణీ, నిత్యావసరాల పంపిణీ, పేద ప్రజలకు తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు, వెట్ గ్రైండర్స్, దుప్పట్లు, వికలాంగులకు చేయూత, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లొ, కర్నూలు, విశాఖపట్నం వరద బాధితులకు నిత్యావసరాలు, విరాళాలు, దుప్పట్లు, పంపిణి వంటి ఎన్నో సేవలు అందించడం జరిగింది,యువ ఇంజనీర్ కి యాక్సిడెంట్ జరిగితే నిమ్స్ హాస్పిటల్ లో వారికి చికిత్స కోసం ధన సహాయం చేయడం జరిగింది. గవర్నమెంట్ స్కూల్స్ లొ పుస్తకాలు, ఎక్సమినేషన్ కిట్స్,ఉచిత వైద్య సేవలు అందించడం జరిగింది. ముఖ్యంగా పలు కాలనీలలో కార్పొరేట్ హాస్పిటల్స్ వారిని తీసుకొచ్చి ఇప్పటికి 15 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి,పేద వారికి అండగా ఉంటూ,సమాజ సేవ చేస్తున్నారు, ప్రసాద్స్ ఫౌండేషన్ లో డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో పాటు లీలా ప్రసాద్ ఫౌండేషన్ డైరెక్టర్‌గా,ప్రోగ్రాం చీఫ్ కో ఆర్డినేటర్ గా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. యువతకు క్రికెట్,షటిల్ బ్యాట్మింటన్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది. ముఖ్యంగా చేతన ఫౌండేషన్ వెనిగళ్ళ రవి కుమార్ సహకారం తో, వారి స్ఫూర్తి తో ప్రసాద్స్ ఫౌండేషన్ స్థాపించడం, పేదల పాలిట ఒక వరం గా భావిస్తున్నట్లు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు, అనాథ పిల్లలకు ఫ్రూట్స్, బ్రెడ్స్, నిత్యావసరాలు, గత 20 సంవత్సరాలలో అనేక సార్లు సహాయం చేయడం జరిగింది. అనాథలు ఫుట్ పాత్ మీద పడుకునే వారిని గుర్తించి వారికి ఆహారం అందించడం, వారికి దుప్పట్లు అందించడం జరిగింది. అలాగే సేవే లక్ష్యం సేవే ముఖ్యం అనే నినాదం తో ఎన్నో కార్యక్రమాలు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వేల సంఖ్యలో మొక్కలు నాటారు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా, జోన్ చైర్మన్ గా, అనేక బ్లడ్ డొనేషన్ క్యాంపులు, హెల్త్ క్యాంపులు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, కళ్ల అద్దాల పంపిణి, కంటి రెటీనాలు కలెక్ట్ చేయడం జరిగింది, ముఖ్యంగా ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఏ కార్యక్రమం తలపెట్టినా అందుబాటులో ఉండడం, తలపెట్టిన కార్యక్రమం కోసం అహర్నిశలు కృషి చేయడం చాలా సంతోషంగా ఉంది అని ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ తెలిపారు. అలాగే మా ప్రసాద్స్ ఫౌండేషన్ రీల్స్ కాదు రియల్ గా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రతి నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి వారికి అండగా వుండే ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కి, మా సభ్యులు భాషా , రవి, వినోద్ చౌదరి, సురేందర్, రాంబాబు, మూర్తి , శేఖర్ నాయుడు, వెంకట్రావ్, ఎం ఆర్ కె చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి , నరేశ్ నాని, అభిజిత్, రాము, యశ్వంత్, వరుణ్, మహేశ్ బాబు లకు ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని లీలా ప్రసాద్ తెలిపారు.

### జాతీయస్థాయి క్రీడాకారుడిని

# సన్మానించిన తాజామాజీ ఎంపీపీ



వాస్తవం : చందుర్తి

రాష్ట్ర స్థాయి క్రీడలలో ఉత్తమ ప్రతిభను చాటుకొని జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎన్నికైన చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన సర్దని రాజేశం- పద్మ దంపతుల రెండవ కుమారుడైన వేణు ను అభినందిస్తూ చందుర్తి తాజా మాజీ ఎంపీపీ బైరగోని లావణ్య-రమేష్ సోమవారం ఘనంగా సన్మానించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఎంపీపీ పదవి కాలంలో పల్లె ప్రగతిలో క్రీడా మైదానంతో ఎంతోమంది యువకులకు, విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలలో ప్రోత్సహించి క్రీడల్లో ప్రతిభ ప్రావీణ్యం పెరిగిందని లావణ్య అన్నారు. దాని ఫలితమే జాతీయస్థాయికి ఎదిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నర్సింగాపూర్ సర్పంచ్ మరాటి మల్లిక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరగోని రమేష్ గౌడ్, ముత్యాల నరేష్, ఎల్లారెడ్డి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించిన

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే సతీమణి




వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని సోమవారం జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ సతీమణి వర్ష దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు వర్ష కుటుంబీకులకు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందించారు.

### ఘనంగా మధు సురేందర్ నాయుడు

# జన్మదిన వేడుకలు



వాస్తవం : ఉప్పల్

నాచారం విశ్వనాథ్ అపార్ట్మెంట్స్‌లో తలారి మధు సురేందర్ నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మధు సురేందర్ నాయుడు మాట్లాడుతూ,నా జీవితంలో ప్రతి సంవత్సరం జన్మదినం ఒక కొత్త బాధ్యతను గుర్తుచేస్తుంది. మీరు అందరూ చూపుతున్న అభిమానమే నాకు బలం. సమాజానికి ఉపయోగపడే విధంగా సేవ చేయడం నా లక్ష్యం. మీ అందరి ఆశీస్సులతో మరింత సేవా కార్యక్రమాలు చేపడతాను తెలిపారు. ఈ కార్యక్రమానికి వెంకటరమణారెడ్డి,మధుసూదన్ రెడ్డి,రమేష్,ముత్యమాచారి, రామకృష్ణ రాజు,నవీన్,సంపత్,లింగయ్య,అజయ్,జీవన్,అరుణ్,బాలరాజు, ప్రకాష్,విజయ్, శరణమయ్య,చిరంజీవి అభిమానులు,జనసేన పార్టీ కార్యకర్తలు, కో-ఆప్టెడ్ కార్పొరేటర్ సర్వేష్,శ్రీనివాస్,సంగమేష్, పాల్గొన్నారు.


# యుద్ధం..భీకరం

పశ్చిమాసియాలో యుద్ధం మరో తీవ్రమైన మలుపు తీసుకుంటోంది. ఇప్పటివరకు అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై విరుచుకుపడితే.. ఇరాన్ బదులుగా ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై దాడులు చేస్తోంది. సోమవారం ఇరాన్‌కు మద్దతుగా లెబనాన్‌లోని హెజ్బొల్లా తీవ్రవాద సంస్థ, ఇరాకీ సాయుధ మిలీషియా గ్రూపులు తెరపైకి వస్తే.. మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్‌కు తోడుగా ఫ్రాన్స్, యూకే, జర్మనీ రంగంలోకి వచ్చాయి. ఈ మేరకు మూడు దేశాలు సోమవారం ఉమ్మడిగా ప్రకటన విడుదల చేశాయి.



- అమెరికాకు తోడుగా రంగంలోకి బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ
- ఇరాన్‌కు మద్దతుగాహెజ్బొల్లా, ఇరాకీ సాయుధ మిలీషియా
- దాడులు నాలుగైదు వారాలు కొనసాగుతాయన్న ట్రంప్
- ఇరాన్‌పై కొన్ని అరబ్ దేశాలూ దాడి చేస్తాయని ప్రకటన
- చర్చల కోసం ప్రయత్నించట్లేదని స్పష్టం చేసిన ఇరాన్
- ఇజ్రాయెల్, ఇరాక్, గల్ఫ్ దేశాల్లో ఇరాన్ క్షిపణి దాడులు
- ఆరామ్‌కో చమురు రిఫైనరీపై దాడి.. సరఫరా బంద్
- ఇరాన్‌పై మరింతగా విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్
- లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపైనా భీకర దాడి
- హోర్ముజ్ మార్గంలో చమురు నౌకలపై డ్రోన్ దాడులు
- భారతీయుడు సహా ఇద్దరి మృతి
- కూలిపోయిన మూడు అమెరికా ఎఫ్-15ఈ ఫైటర్లు
- వాటిని కువైట్ పొరపాటున కూల్చేసిందన్న అమెరికా
- వాటిలో ఒక దాన్ని తామే కూల్చేశామన్న ఇరాన్
- ఖమేనీ భార్య మృతి.. తాత్కాలిక సుప్రీం అరాఫీ కూడా చనిపోయినట్లుగా ప్రచారం

**దుబాయ్, మార్చి 2:** పశ్చిమాసియాలో యుద్ధం మరో తీవ్రమైన మలుపు తీసుకుంటోంది. ఇప్పటివరకు అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై విరుచుకుపడితే.. ఇరాన్ బదులుగా ఇజ్రాయెల్‌తోపాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై దాడులు చేస్తోంది. సోమవారం ఇరాన్‌కు మద్దతుగా లెబనాన్‌లోని హెజ్బొల్లా తీవ్రవాద సంస్థ, ఇరాకీ సాయుధ మిలీషియా గ్రూపులు తెరపైకి వస్తే.. మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్‌కు తోడుగా ఫ్రాన్స్, యూకే, జర్మనీ రంగంలోకి వచ్చాయి. ఈ మేరకు మూడు దేశాలు సోమవారం ఉమ్మడిగా ప్రకటన విడుదల చేశాయి. హెజ్బొల్లా ఆదివారం రాత్రి ఉన్నట్టుండి ఇజ్రాయెల్‌పైకి దాడికి దిగడంతో.. ప్రతిగా ఇజ్రాయెల్ లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. అమెరికా, ఇజ్రాయెల్‌లకు మద్దతుగా యూకే తెరపైకి రావడంతో సైప్రస్‌లోని యూకే సైనిక స్థావరంపై ఇరాన్ డ్రోన్ దాడులు చేసింది. అంతేకాదు భారీ స్థాయిలో క్షిపణి దాడులు కూడా చేస్తామని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. మరోవైపు తమ ప్రాంతాలపై దాడులు ఆపకుంటే.. తాము ఇరాన్‌పై దాడికి దిగుతామని సౌదీ, కువైట్, ఖతార్, బహ్రెయిన్ హెచ్చరించాయి. ఇజ్రాయెల్, అమెరికా ఆదివారం అర్ధరాత్రి తర్వాత ఇరాన్ రాజధాని టెహ్రాన్, ఇస్ఫహాన్ నగరాల్లో భీకర దాడులకు దిగాయి. ఫైటర్లు, క్షిపణులతో విరుచుకుపడ్డాయి. మొత్తంగా ఇరాన్‌లో 130 పట్టణాలపై దాడులు చేశాయి. నౌకాదళ స్థావరాలపై బాంబుల వర్షం కురిపించాయి. ఇరాన్ క్షిపణి ప్రయోగ వ్యవస్థలు, డ్రోన్ స్థావరాలపై ప్రత్యేక దృష్టిపెట్టి విధ్వంసం చేసినట్టు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) సోమవారం ప్రకటించింది. ఇరాన్‌కు చెందిన రెండు సుఖోయ్-24 ఫైటర్లను కూల్చేశామని ఖతార్ రక్షణ శాఖ ప్రకటించింది. ఇక అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో ఇరాన్‌లో మృతుల సంఖ్య 555కు చేరిందని రెడ్ క్రిసెంట్ సంస్థ వెల్లడించింది. టెహ్రాన్‌లోని గాంధీ ఆస్పత్రి సహా ఇరాన్‌వ్యాప్తంగా 9 ఆస్పత్రులపై ఇజ్రాయెల్, అమెరికా దాడులు చేశాయని ఇరాన్ పార్లమెంట్ హెల్త్ కమిటీ సభ్యురాలు ఫాతిమా బేగీ తెలిపారు. కాగా ఖమేనీ మరణంతో ఇరాన్ తాత్కాలిక సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన అయతుల్లా అలీరెజా అరాఫీ సోమవారం ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో మరణించారనే ప్రచారం జరిగింది. కొన్ని ఇజ్రాయెల్ వార్తా సంస్థలు, సోషల్ మీడియాలో దీనిపై కథనాలు వచ్చాయి. కానీ అంతర్జాతీయ వార్తా సంస్థలుగానీ, ఇరాన్ అధికారిక మీడియాగానీ దీనిని ధ్రువీకరించలేదు. ఇక ఇరాన్ కొత్త నేతలు తనతో చర్చలు జరిపేందుకు ముందుకు వచ్చారన్న ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ భద్రతా మండలి చీఫ్ అలీ లరిజని ఖండించారు. తాము అమెరికాతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడి చేస్తుండటంతో అమెరికా తన ఫైటర్లను సైప్రస్‌కు తరలిస్తోందని.. అక్కడి నుంచి కూడా వెళ్లిపోయేలా సైప్రస్‌పై భారీ స్థాయిలో క్షిపణి దాడులు చేపడతామని ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండర్ ఇబ్రహీం జబారి సోమవారం ప్రకటించారు. ఇక బహ్రెయిన్, ఖతార్, దుబాయ్, అబుధాబి, సౌదీ, కువైట్, జోర్డాన్‌లలోని అమెరికా సైనిక స్థావరాలు లక్ష్యంగా ఇరాన్ వందలాది క్షిపణులు, డ్రోన్లను ప్రయోగించింది. చాలా వరకు క్షిపణులను మధ్యలోనే అడ్డుకున్నా కొన్ని మాత్రం లక్ష్యాలను తాకాయి. సోమవారం ఆ దేశాల్లోని పలు ప్రాంతాల్లో పేలుళ్లు జరిగాయి. శని, ఆదివారాల్లో 172 క్షిపణులు, 817 డ్రోన్లను విజయవంతంగా అడ్డుకున్నామని యూఏఈ ప్రకటించింది. ఇక 'ట్రూ ప్రామిస్ 4 ఆపరేషన్'లో భాగంగా పెద్ద సంఖ్యలో ఖైబర్ క్షిపణులను ఇజ్రాయెల్‌పై ప్రయోగించామని ఐఆర్‌జీసీ ప్రకటించింది. ఇజ్రాయెల్ రాజధాని టెల్‌అవీవ్, జెరుసలేంలోని ప్రభుత్వ కార్యాలయాలను ధ్వంసం చేశామని తెలిపింది. ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం, ఎయిర్ ఫోర్స్ హెడ్‌క్వార్టర్స్‌పై దాడి చేశామని పేర్కొంది. అయితే ఇది తప్పుడు ప్రచారమని, ఇరాన్ క్షిపణులేవీ తాకలేదని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇక ఇరాన్ క్షిపణి దాడిలో ఇజ్రాయెల్‌లోని బీట్ షెమటషలో తీవ్ర నష్టం జరిగింది. 9 మంది మరణించగా.. మరో 11 మంది జాడ తెలియడం లేదని అధికారవర్గాలు తెలిపాయి. మరోవైపు ఇరాక్ లోని బాగ్దాద్‌లో అమెరికా రాయబార కార్యాలయం, ఎర్బిల్ నగరంలోని విమానాశ్రయంపై ఇరాన్ అనుకూల 'ఇస్లామిక్ రెసిస్టెన్స్' ఉగ్రవాద సంస్థ 23 డ్రోన్ దాడులు చేసింది. ఖమేనీని చంపినందుకు ప్రతీకారంగా దాడులు చేపట్టినట్టు ప్రకటించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితి, ఇరాన్ ప్రతిదాడులను ఎదుర్కొనేందుకు తాము అమెరికాతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు యూకే, ఫ్రాన్స్, జర్మనీ ప్రకటించాయి. ఈ మేరకు మూడు దేశాల ప్రభుత్వాధినేతలు కీర్ స్టార్మర్, ఎమ్మాన్యుయెల్ మేక్రాన్, ఫ్రెడరిక్ మెర్జ్ ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. తమ మిత్రదేశాలపై ఇరాన్ చేస్తున్న దాడులు దారుణమని.. పశ్చిమాసియా ప్రాంతంలోని తమ మిలిటరీ సిబ్బంది, పౌరులకు దీనితో ముప్పు ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలో తమ దేశ, మిత్రదేశాల ప్రయోజనాలను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసే సామర్థ్యాన్ని దెబ్బతీసేందుకు తగిన చర్యలు చేపడతామన్నారు. అయితే నేరుగా ఇరాన్‌పై దాడికి దిగుతారా, మిత్రదేశాలకు సహాయకంగా ఉంటారా అన్న వివరాలేమీ వెల్లడించలేదు. నిజానికి ఇరాన్‌పై యుద్ధం లో అమెరికాకు తోడుగా ఉంటామని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆదివారమే ప్రకటించారు. ఈ క్రమంలో సైప్రస‌లోని అక్రోటిరిలో ఉన్న యూకే సైనిక స్థావరంపై ఇరాన్ డ్రోన్ దాడి చేసి, రన్‌వేను ధ్వంసం చేసింది. మరోవైపు ఫ్రాన్స్‌లోని నౌకాదళ స్థావరంపై డ్రోన్ దాడి జరిగినట్టు ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ పేర్కొన్నారు. యూఏఈ, బహ్రెయిన్‌లలోని అమెజాన్ వెబ్ సర్వీసెస్ క్లౌడ్ డేటా సెంటర్లపై డ్రోన్ దాడులు జరిగాయి. యూఏఈ డేటా సెంటర్‌పైకి ఒక వస్తువు దూసుకొచ్చి మంటలు చెలరేగాయని, దానితో డేటా సెంటర్ పనిచేయడం లేదని అమెజాన్ సోమవారం ప్రకటించింది. దానితోపాటు బహ్రెయిన్ డేటా సెంటర్‌లోనూ సమస్యలు తలెత్తాయని తెలిపింది. దీనికి కారణమేంటో వెల్లడించలేదు. సోమవారం అమెరికాకు చెందిన మూడు ఎఫ్-15ఈ స్ట్రైక్ ఈగిల్ మల్టీరోల్ ఫైటర్లు కువైట్‌లో కూలిపోయాయి. అందులో ఒక దానిని ఇరాన్ క్షిపణులతో కూల్చివేసినట్టుగా ఆ దేశ మీడియాలో వార్తలు వచ్చాయి. ఒక ఫైటర్ గింగిరాలు తిరుగుతూ నేలకూలుతున్న వీడియోలను ప్రసారం చేశాయి. అయితే కువైట్ గగనతల రక్షణ వ్యవస్థలు ఆ విమానాలను పొరపాటున శత్రుదేశానికి చెందినవిగా భావించి కూల్చివేశాయని అనంతరం కువైట్ ప్రభుత్వం, అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించాయి. ఆ ఫైటర్లలోని ఆరుగురు పైలట్లు సురక్షితంగా బయటపడ్డారని తెలిపాయి. ఒక్కో ఎఫ్-15ఈ ఫైటర్ విలువ రూ.1,100 కోట్లు. సౌదీ అరేబియాలోని అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారాల్లో ఒకటైన రాస్ తనురా రిఫైనరీపై ఇరాన్ డ్రోన్లతో దాడులు చేసింది. కొన్నింటిని మధ్యలోనే అడ్డుకోగా రెండు డ్రోన్లు రిఫైనరీని తాకి పేలుళ్లు సృష్టించాయి. దీనితో రిఫైనరీని తాత్కాలికంగా నిలిపివేశామని సౌదీ రక్షణ శాఖ ప్రతినిధి వెల్లడించారు. హోర్ముజ్ జలసంధిలో ఒమన్ తీరానికి సమీపంగా మార్షల్ ఐల్యాండ్స్ జెండాతో ప్రయాణిస్తున్న ఎంకేడీ వ్యోమ్ చమురు ట్యాంకర్ నౌకపై ఇరాన్ సోమవారం డ్రోన్ దాడి చేసింది. దీనితో నౌక ఇంజన్ రూమ్‌లో పేలుడు జరిగి మంటలు చెలరేగాయి. ఒక భారతీయ ఉద్యోగి మృతిచెందారు. ఘటన సమయంలో నౌకలో 16 మంది భారతీయులు, నలుగురు బంగ్లాదేశీలు, ఒక ఉక్రెయినీ సహా 21 మంది సిబ్బంది ఉన్నారని ఒమన్ మ్యారీటైమ్ సెక్యూరిటీ సెంటర్ వెల్లడించింది.




## బాధిత కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేత

### అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆదివారంపేట



**వాస్తవం : రామగిరి**

రామగిరి మండలం ఆదివారంపేట గ్రామంలో గత శని వారం 21-02-2026 కన్నూరి దుర్గమ్మ మృతి చెందగా వారి ఆర్థిక పరిస్థితి చూసి వారికి చేయూత ఇవ్వాలనే ఉద్దే శంతో సోమవారం రోజున దిన కర్మకు కుమారులైన కన్నూరి ఓదెలు,కన్నూరి పర్వతాలు వారిని పరామర్శించి వారికి,అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సంస్థ సభ్యులు కన్నూరి బాపు,కన్నూరి రాజయ్య (ఫిల్డ్ అసిస్టెంట్),కన్నూరి నాగేష్,కన్నూరి రాజు(జర్నలిస్ట్), కన్నూరి మోహన్,కన్నూరి రాజేష్,కాంపెల్లి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.